

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 1, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## చిన్నారుల పోషణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



2లో..

మన ఇసుక వాహనం

...we carry your trust

# కొత్త ఇసుక విధానం అమలు

**కసరత్తు ప్రారంభించిన అధికారులు**

**మన ఇసుక వాహనం యాప్ తెచ్చిన ప్రభుత్వం**

**అమలు చేసేందుకు చర్యలు చేపట్టిన అధికారులు**

ప్రభాతవార్త , వరంగల్ బ్యూరో:

రోజు రోజుకు ఇసుక డిమాండు పెరుగుతుంది. ఇల్లు కట్టుకునే వారి సంఖ్య పెరిగింది. గ్రామాల్లో సైతం నూతన ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలని అనుకుంటారు. ఈ క్రమంలో ఇళ్ల నిర్మాణము చేపట్టడంతో ఇసుక ధర కొండెక్కటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. బయట ట్రాక్టర్ ఇసుక కొనాలంటే ఎనిమిది నుంచి పది వేల రూపాయలు ధర పలుకుతుంది. అందుబాటులో ఇసుక లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. తప్పని పరిస్థితుల్లో అదిక ధరలు చెల్లించి ఇసుకను కొనుగోలు చేయక తప్పడం లేదు. ఈ క్రమంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చెప్పనలవి కాకుండా ఉంది. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాల వారు ఇల్లు నిర్మించుకోవాలంటే వేలకు వేలు పెట్టి ఇసుక కొనుగోలు చేసుకోవాలంటే ఆర్థిక భారం పడుతుంది. దొంగ చాటుగా ఇసుకను తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

## ములుగులో జిల్లా విద్యుత్ కేంద్రం ఏర్పాటులో జాప్యమెందుకు..?



**సరిపడా సిబ్బంది లేక ఇబ్బందుల్లో వినియోగదారులు**

**16 జిల్లాలకు ఎస్.ఈ కార్యాలయాలు ఉన్నప్పుడు**

**ములుగు జిల్లాకు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు**

**ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు మంత్రి సీతక్క చొరవ చూపాలి**

ములుగు, ప్రభాతవార్త :

నిరుపేడ గిరిజనులు అధిక సంఖ్యలో ఉన్న ములుగు జిల్లాలో విద్యుత్‌శాఖకు జిల్లా ఎస్ఈ కార్యాలయం లేకపోవడంతో పాటు విద్యుత్ శాఖలో సరిపడా సిబ్బంది లేకపోవడంతో జిల్లాలోని వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక ములుగు రెవెన్యూ డివిజన్‌ను కలుపుకొని భూపాలపల్లి జిల్లా ఏర్పాటు జరిగింది. దీనితో ఎస్.ఈ కార్యాలయం భూపాలపల్లి లో ఏర్పాటు జరిగింది. ఫిబ్రవరి 2019 వ సంవత్సరంలో భూపాలపల్లి నుండి ములుగు జిల్లా ఏర్పాటు జరిగింది. 2లో..

## ప్రైవేటు బస్సు బోల్తా.. తప్పిన ఘోరప్రమాదం



2 లో..

పలువురికి తీవ్రగాయాలు

జనగామ బ్యూరో, ప్రభాతవార్త :

బెంగళూరు నుంచి వరంగల్ వైపు వెళ్లుతున్న ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు టైరుపంక్చర్‌కావడంతో బోల్తాపడిన సంఘటనలో తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

## కలప స్మగ్లర్లకు చెక్



**అక్రమంగా నిల్వచేసిన కలప దుంగల పట్టివేత**

**కలిపాక అడవుల్లో భారీగా**

**కలప దుంగల డంప్ లభ్యం**

**ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో దాడులు**

2లో..

## మత్తు పధార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



16లో..

హన్మకొండ జిల్లా రెవిన్యూ అధికారి వై.వి.గణేష్

హన్మకొండజిల్లాబ్యూరో– ప్రభాతవార్త:

హనుమకొండ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా రెవిన్యూ అధికారి(డీఆర్వో)వై.వి.గణేష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో కూడిన...

# కొత్త ఇసుక విధానం అమలు

మొదటిపేజీ తరువాయి

పలుచోట్ల ఉన్న ఇసుక రిచ్‌ల నుండి గుట్టుచప్పుడు కాకుండా ఇసుక డంపులు ఏర్పాటు చేసుకొని రాత్రికి రాత్రే ఇతర చోట్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఒకవైపు గుట్ట చప్పుడు కాకుండా మరోవైపు అధిక ధరలు చెల్లించి ఇసుకను కొనుగోలు చేసుకోవాలంటే ప్రజలకు తలకు మించిన భారంగా తయారైంది. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వము ప్రవేశపెట్టింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ విధానము అమలు జరుగుతుంది. సూర్యాపేట జిల్లాలో ఈ విధానము అమలు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. నూతన ఇసుక టాక్సీ అమలుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే మన ఇసుక వాహనం యాప్‌ను ప్రభుత్వము తీసుకొచ్చింది. ఇసుక సరఫరాకు తాసిల్దార్ కార్యాలయములో ట్రాక్టర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టారు. గతంలో గుర్తించిన జియో కో ఆర్డినేట్స్‌లో ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేసేందుకు జాబితా సిద్ధం చేస్తున్నారు. మన ఇసుక వాహనం విధానము అమలు చేస్తే జిల్లాల్లో ట్రాక్టర్ ఇసుక ధర 1800 రూపాయల నుంచి 2000 వరకు ఉంటుంది. పేద ప్రజలపై భారం తగ్గుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నందున ఇసుకకు గిరాకీ పెరగనుంది. నూతన ఇసుక విధానంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి ఇబ్బందులు తొలగనున్నాయి.


# ములుగులో జిల్లా విద్యుత్ కేంద్రం ఏర్పాటులో జాప్యమెందుకు..?

మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ జిల్లా కేంద్రంలో ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు జరుగలేదు. ఇక అప్పటి నుండి ఒక జిల్లాకు చెందిన సిబ్బంది రెండు జిల్లాలకు పనిచేస్తుంది. ములుగు జిల్లా ఏర్పాటు జరిగి ఐదేళ్లు కావస్తున్నా ఇంత వరకు విద్యుత్ ఎస్ఈ కార్యాలయం మంజూరు కాలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎంత మొత్తకున్నా జిల్లా విద్యుత్ కార్యాలయం ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనైనా మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ద పెడితే జిల్లా ఎస్.ఈ కార్యాలయం అయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యుత్ అధికారులు అంటున్నారు. ములుగులో ఎస్.ఈ కార్యాలయం లేకపోవడంతో ఏ చిన్న పని ఉన్నా జిల్లాలోని విద్యుత్ వినయోగదారులు, విద్యుత్ అధికారులు, సిబ్బంది విలువైన సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోతూ భూపాలపల్లి జిల్లా కు వెళ్లాల్సి వస్తుంది. అయినా కొన్ని సందర్భాల్లో పనులు కాకుంటే మరుసటి పోవడం తో తీవ్ర ఆర్థికంగా నష్టపోతున్నారు. ములుగు జిల్లా ఏర్పాటు జరిగాక ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ స్టాఫ్ మొత్తం 99 ఆర్టిజన్స్ ఉండాల్సి ఉండగా, కేవలం 71 మంది మాత్రమే ఉన్నట్లు తెలిసింది. జిల్లాలో సబ్ స్టేషన్స్ మొత్తం 31 ఉండగా, ప్రొవెన్షియల్ స్టాఫ్ ఈఆర్ఓ ములుగు 13 మంది, ఈఆర్ఓ ఏటూరునాగారం 08 మంది డీఈఈ ములుగు 14 మంది విత్ ఆర్టిజన్స్ కలిసి 35 మంది ఉన్నారు. ములుగు జిల్లాలో అడిషనల్ అసిస్టెంట్ ఇంజినీర్ (ఏడీఈ) ఆఫీసులు 3 ఒకటి నూగూరు వెంకటాపురం, రెండవది ఏటూరునాగారం, ముడవది ములుగు ఉన్నాయి. అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) ఆఫీసులు 10 1, ములుగు, 2 వెంకటాపూర్, 3 మల్లంపల్లి, 4 పస్రా, 5 తాడ్వాయి, 6 కన్నాయిగూడెం, 7 ఏటూరునాగారం, 8 మంగపేట, వాజేడు, 10 నూగూరు, వెంకటాపురం ఉన్నాయి. ఇంకా కావాల్సినవి ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, తాడ్వాయిలో కొత్త సబ్ డివిజన్, కొత్త సెక్షన్ ఆఫీస్‌లు 1 మేడారం, 2 రాజిపేట, జాంగాలపల్లి, ఎలుబాకల్లో మంజూరు కావాల్సి ఉంది. ఒక సబ్ స్టేషన్ కి 4 ఆపరేటర్లు (ఆర్టిజన్స్), ఒక వాచ్ మెన్ ఉండాలి. జిల్లాలో మొత్తం 31 సబ్ స్టేషన్‌లు ఉండగా 124 మంది ఆపరేటర్లు ఉండాలి. కానీ 71 మంది మాత్రమే ఉన్నారు. 31 మంది వాచ్‌మెన్‌లకు గాను ముగ్గురే ఉన్నారు. 28 మంది వాచ్‌మెన్‌ల లోటు ఉంది. గత నాలుగు సంవత్సరాల క్రితం నుండి ఎన్‌జీ ఎన్‌పిడిసీఎల్ పరిధిలో పదోన్నతులు లేవు. ఒక వర్గం ఆర్‌ఓఆర్ పద్ధతిలో మెరిట్ కమ్ సీనియారిటీ పద్ధతిలో మరొక వర్గం మెరిట్ కమ్ సీనియారిటీ పద్ధతిలో ప్రమోషన్స్ పద్ధతిలో ప్రమోషన్స్ ఇవ్వాలని, పరస్పరం ఇరు వర్గాలు కోర్టుకు వెళ్లారు. విద్యుత్ ఉద్యోగులంతా ప్రమోషన్స్ లేక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనారు. దీనితో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చొరవ తో సిఎండీ వరుణ్ రెడ్డి చాకచక్యంగా వారం రోజుల్లో ప్రమోషన్స్ ప్రక్రియ ముగించారు. దీనితో రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులు సంబరాలు జరుపుకున్నారు. ప్రమోషన్స్ కారణంగా ములుగులో ఉన్న జెఎల్‌ఎంలు పదోన్నతులు పొందుట వలన ములుగు జిల్లాలో లైన్‌మెన్‌లు కొరత ఏర్పడింది. ములుగు జిల్లాకు ఒక సెక్షన్ కు 10 మంది చొప్పున 100 మంది జెఎల్‌ఎంలను రిక్రూట్ చేస్తేనే వినియోగదారులకు మెరుగైన సేవలిందించగలుగుతారు. ములుగు జిల్లా బైఫరిఫికేషన్ జరిగి 5 సంవత్సరాలు అయింది. అప్పుడు ప్రతి సెక్షన్‌కు ఒక ఫోర్‌మెన్/సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ ఉండే విధంగా నిర్ణయించారు. దరదృష్టవశాత్తు పస్రా, వాజేడు, వెంకటాపురం నూగూరు ఈ మూడు సెక్షన్స్‌కు ఇవ్వలేదు. వాటికి కూడా కేటాయించాల్సి ఉండగా ఎందుకో బ్రెక్ పడింది. అన్ని రంగాల్లో వెనుకబడిన ములుగు ఏజెన్సీ జిల్లాకు కార్యాలయం సాంక్షన్ ఇవ్వడం అధికారులకు ఇష్టం లేదా ?ఇంకా ఏదైనా కారణాలు ఉన్నాయా ? తెలియరావాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో టీజీఎన్‌పిడిసీఎల్ పరిధిలో 17 జిల్లాలు ఉన్నాయి. 16 జిల్లాలకు జిల్లా సూపరింటెండింగ్ కార్యాలయాలు ఉన్నాయి. ఒక్క ములుగు జిల్లా కు మాత్రమే ఎస్.ఈ కార్యాలయం మంజూరుకు నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ గద్దె దిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ములుగు జిల్లా మంత్రి డా. సీతక్క ప్రభుత్వ పాలనలో అత్యంత కీలకమైన వ్యక్తిగా కొనసాగుతుంది, మంత్రి సీతక్క తలుచుకొని ములుగు జిల్లాకు విద్యుత్ కార్యాలయం మంజూరు చేయించి ప్రజలకు మెరుగైన సేవలందించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ములుగు జిల్లాలో ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటుచేయక సమ్మక్క సారలమ్మ తల్లులను అవమానించినట్లు పలువురు భావిస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి సీతక్క చొరవ తీసుకొని సీఎండీని ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటుకు ఆదేశించాలని, ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు చేసి స్టాఫ్ ను బైఫర్‌ఫికేషన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. క్రింది స్థాయి ఉద్యోగుల నియామకాలపై మంత్రి సీతక్క దృష్టి పెట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు. గత వారం రోజుల క్రితం ఎన్‌జిఎన్‌పీడీసీఎల్ పరిధిలో 2300 మందికి ప్రమోషన్స్ ఇచ్చారు. అయినా తక్కువ సిబ్బంది ఉన్నా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి వినియోగదారులకు ఎలాంటి అవస్థలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ములుగు జిల్లా ఆవిర్భావం జరిగిన తరువాత పోలీసు శాఖకు ఎస్పీ కార్యాలయం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖను ఏర్పరిచి డి.ఎం అండ్ హెచ్‌ఓ ను నియమించారు.

ఇలా అనేక శాఖలకు చెందిన జిల్లా కార్యాలయాలు ఏర్పరిచి అధికారులను నియమించారు. అయితే విద్యుత్ శాఖకు సంబంధించి జిల్లా కార్యాలయం ఏర్పాటు చేయక ఎస్.ఈ ని నియమించకపోవడం బిహెచ్‌పిఎల్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజినీరింగ్ ములుగు జిల్లా అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ క్రమంలో భూపాలపల్లి, ములుగు జిల్లాలలకు ఒక్కడే ఎస్ఈ కావడం తో పనులు సకాలంలో కాకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. భౌగోలికంగా అత్యధిక విస్తీర్ణం కలిగి, ఆపారమైన అటవీ సంపద కలిగి, సుమారు 3 లక్షల పై చిలుకు 2011 జానాభా లెక్కల ప్రకారం జానాభా కలిగిన ములుగు జిల్లాను చిన్న చూపు చూస్తు విద్యుత్ ఎస్.ఈ కార్యాలయాన్ని ఇప్పటి వరకు ఏర్పాటు చేయకపోవడం, మేనేజ్‌మెంట్ యొక్క పూర్తి వైఫల్యంగా పలువురు భావిస్తున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ములుగు జిల్లాలో జరుగుతుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం అధిక మొత్తంలో ఖర్చు అవుతుంది. జాతర సమయంలో విద్యుత్ సిబ్బంది 24 గంటలు నిరంతరం కష్టపడి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా పనిచేస్తున్నారు. ఇలాంటి పేరున్న ములుగు జిల్లాలో విద్యుత్ జిల్లా కార్యాలయం లేకపోవడం విడ్డూరంగా ఉంది. ములుగు జిల్లా ఏర్పడి సుమారు ఐదేళ్ల కాలం కావస్తున్న ఇంత వరకు ములుగు జిల్లా విద్యుత్ కార్యాలయం ఏర్పాటుకు నోచుకోకపోవడం బాధాకరంగా ఉంది. జిల్లా మంత్రి అయిన డా. సీతక్క చొరవ చూపి ములుగు జిల్లా కేంద్రంలో ఎస్.ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం



**చిట్యాల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావించి 48ఏండ్లు పూర్తి చేసుకొని 40వ ఏళ్లలోకి అడుగెడుతున్న నేపథ్యంలో ఏవైఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సంఘం ఏర్పడిందని నేటి వరకు 48వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. సంఘం ద్వారా బడుగు బలహీన వర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాల సమస్యలపై ఉద్యమించి, ఎన్నో విజయాలు సాధించామని చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు యుగేంధర్, శ్రీనివాస్, ప్రతాప్, కిరణ్, చందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బస్సు బోల్తా.. తప్పిన ఘోరప్రమాదం





మొదటిపేజీ తరువాయి

జనగామ మండలం యశ్వంతాపూర్ వద్ద వరంగల్ జాతీయ రహదారిపై మార్నింగ్‌స్టార్ ట్రావెల్స్‌కు చెందిన ఎపీ39 డబ్ల్యు 2966నంబరు గల ప్రైవేటు బస్సు బెంగళూరునుంచి వరంగల్‌కు వెళ్లుతున్న క్రమంలో బస్సు టైరు ఒక్కసారిగా పేలిపోవడంతో అదపుతప్పిన బస్సు బోల్తాపడినట్లు సమాచారం. ఈఘటనతో బస్సులో 25మంది ప్రయాణికులు ఉండగా వారిలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా, 23మంది ప్రయాణీకులు తృటిలో ఘోరప్రమాదం నుంచి స్వల్పగాయాలతో బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన విషయమై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను జనగామ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, బస్సు బోల్లాపడడంతో సుమారు కిలోమీటరు మేర భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. బస్సులో ప్రయాణీస్తున్న వారందరూ గాయాలతో బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# కలప స్మగ్లర్లకు చెక్



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త :**

ఏజెన్సీ సరిహద్దుల్లో కలప స్మగ్లర్ల ఆగడాలు పెచ్చు మిరుతున్నాయి. వెంకటాపురం (నూగురు) మండలంలోని చతీష్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో కలప సమ్మగ్లరున్ల పేట్రేగిపోతున్నారు. అక్రమంగా సేకరించిన టేకుకలపను ఆదాయ వనరుగా మల్చుకొని అక్రమ దందాకు తెరలేపుతున్నారు. ఈ మధ్యకాలంలో ఫారెస్ట్ అధికారులు నమ్మదగిన సమాచారంతో ఆకస్మిక దాడులతో కలప స్మగ్లర్లకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. గత అధికారులు అదే ప్రాంతం నుండి కొన్ని లక్షల విలువైన కలప స్మగ్లింగ్ జరిగినా పట్టించుకోలేదని విమర్శలకు ప్రస్తుత ఫారెస్ట్ అధికారులు చెక్ పెట్టారు. సోమవారం ఆలుబాక సెక్షన్ తిప్పాపురం గ్రామ పంచాయితీ కలిపాక అటవీ ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడులు ఆలుబాక సెక్షన్ ఆఫీసర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో చేసారు. చంద్రమోహన్ వార్త పత్రికకు తెలిపిన వివరాలు సరిహద్దు గ్రామాల్లో కలప స్మగ్లర్లు కలపను తరలించేందుకు ప్రయత్నిస్తున్నారనే సమాచారంతోకలిపాక అడవుల్లో దాడులు చేసారు. ముందే కలప స్మగ్లర్ల ఫారెస్టు అధికారులను కనిపెట్టి ఆ ప్రాంతం నుండి వెళ్లిపోయినట్లు తెలుస్తుంది. ఈ దాడుల్లో భారీ కలప పట్టుకున్నట్లు ఫారెస్ట్ అధికారులు మీడియాకు తెలిపారు. వాటి విలువ సుమారు 1,50,000 ఉంటుందని ఫారెస్ట్ అధికారులు అంచనా వేసారు. కలపను వెంకటాపురం ఫారెస్ట్ ఆఫీస్‌కు తరలించి, కేసు నమోదు చేసి ఉన్నత అధికారులకు సమాచార నిమిత్తం తెలిపినట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. టేకు చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకొనబడతయాని స్మగ్లరన్లను హెచ్చరిస్తున్నారు. ఈ దాడులలో ఆ ప్రాంత బీట్ ఆఫీసర్స్ మౌనిక, లక్ష్మయ్య, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాలలేక వ్యక్తి ఆత్మహత్య

*నెక్కొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నెక్కొండ మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండ గ్రామానికి చెందిన కందగట్ల శ్రీనివాస్(47) ఆటోమొబైల్స్ షాప్ మెకానిక్ పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాలలేక వడ్డీలు, ఈఎంఐలు కట్టలేక మనస్థాపం చెందిన గడ్డి మందు తాగి మృతిచెందాడు. మృతుని భార్య కందగట్ల గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



ఉమ్మడి యెల్లాయిగూడెం గ్రామ పరిధిలో బస్సు సౌకర్యం కల్పించాలంటూ స్థానికులు సోమవారం నర్సంపేట ఆర్టీసీ డిపో అధికారులకు వినతిపత్రం అందించారు. ఎల్లాయిగూడెం, చేరువుకొమ్ము తండ, 16చింతల తండ, మాణిక్య తండ గ్రామాల ప్రజలకు చదువుకొనే విద్యార్థులకు నిత్య అవసరాలకు నర్సంపేటకు వెళ్లి వస్తుంటారు అన్నారు. ఈ మార్గంలో బస్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో మాదిరిగాను ఈ మార్గంలో నర్సంపేట చెన్నారావుపేట జల్లి మీదుగ తిరిగి ఆర్టీసీ బస్సును కొనసాగించాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ రమ బాయి రాథోడ్‌తో పాటు మాజీ ఉపసర్పంచ్ మోహన్ నాయక్, సుఖ్య నాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య యూత్ క్లబ్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు సింగిరెడ్డి విజేందర్

*ఖానాపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*




ఖానాపురం మండలం ధర్మారావుపేటలోని శ్రీ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నూతన కమిటీ ఎన్నికలలో భాగంగా అధ్యక్షునిగా సింగిరెడ్డి విజేందర్‌ను కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే సంఘం చైతన్య యువజన సంఘం అదే ధోరణిలో మరింత ఉత్సహంతో పని చేస్తానని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శిగా చింతల శ్రావణ్, ఉపాధ్యక్షునిగా జంగిలి రవి, సహాయ కార్యదర్శిగా అనుముల దామోదర్, సభ్యులుగా తోట రవి, చెపురి ప్రశాంత్, ఓడనెల్లి సునీల్, బోధ బాలాజీ, గొనె మహేష్, లింగాల శివ, భైరగోని మహేష్, భైకని కుమార్, నలుగురి మురళీ, వల్లే పవన్, గాలి రాజు, జంగిలి చంద్రమౌళి పాల్గొన్నారు.

## పేదల పెన్నిది కాంగ్రెస్ ప్రభుత్వం

*నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



పేదల పాలిట పెన్నిది కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి చేతుల మీదుగా అందించారు. సోమవారం ఎమ్మెల్యే దొంతి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండలంలోని నాగరాజుపల్లి గ్రామపంచాయతీలో వల్లెనర్సయ్యపల్లె గ్రామంలో రూ.500 రూపాయల గ్యాస్ సబ్సిడీ రిసీట్లు గ్రామ ప్రజలకు మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి చిట్యాల ఉపేందర్‌రెడ్డి, మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గొటుకుల రాజకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వల్లె పైడి, మాజీ వార్డు నెంబర్ చెంచు మహిపాల్, నల్లబెల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కదురు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

*దుగ్గొండి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త*



క్రీడలతో మానసిక, శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పాఠశాల ప్రత్యేకాధికారి మంజుల అన్నారు. మండలంలోని మల్లంపల్లి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు అక్షిత మీనాక్షి సిరి అంజలిలు అండర్17, 14 రెజ్లింగ్ పోటీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో ఉత్తమ ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయి ఎంపికైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 3, 4, 5వ తేదిల్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడలతో భవిష్యత్‌తో మంచి మార్గాలు చూపిస్తాయన్నారు. ఆటలతో క్రమశిక్షణ పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ లావణ్య పాల్గొన్నారు.

## దేశభక్తిని సమానత్వాన్ని పెంపొందించిన జాషువా

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



ప్రముఖ సామితీ వేత్త గిరిజా మనోహర బాబు ఈ దేశప్రజల్లో మనసులో నాటుకపోయిన కులపీడనను తన రచనల ద్వారా నశింపచేసి వారిలో దేశభక్తిని సమానత్వాన్ని పెంపొందించే దిశగా జాషువా అద్భుతమైన సాహిత్యాన్ని సృజించాడని ప్రముఖ సాహితీ వేత్త గన్నమరాజు గిరిజా మనోహర బాబు పేర్కొన్నారు. సోమవారం యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోతెలుగు విభాగం అధిపతి డా.కర్రె సదాశివుడు అధ్యక్షతన జరిగిన జాషువా సాహిత్య సమాలోచన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గౌరవం కులానికి, కలానికి అని ఆశ్చర్యపోయే రోజుల్లో జన్మించి కవి కావడానికి ఆరోగ్యకరమైన పరిస్థితులు లేకపోయినా సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి ఆయన సృష్టించిన కవిత్వం ఆయనను మహాకవిగా నిలబెట్టిందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాటకన్నా పాట, కవిత్వం, ప్రజలను తొందరగా చైతన్యం చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా.పుల్లా రమేష్, డా.మామిడి లింగయ్య, డా.ఆగపాటి రాజ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒడితల సతీష్ కుమార్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**-అంబాల రాజ్‌కుమార్**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా వారు మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీ పోరం అధ్యక్షులు రాజు, వై.స్వామి, జడ్సన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో మాజీ వైస్ ఎంపిపి మృతి

*మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



మహదేవపూర్ మాజీ వైస్ ఎంపిపి బండం పుష్పలత సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. గత సంవత్సరం తన భర్త బండం లక్ష్మారెడ్డి కమలాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాగా మాజీ వైస్ ఎంపిపి స్వగ్రామం బొమ్మాపూర్‌లో తన భర్త బండం లక్ష్మారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మాజీ వైస్ ఎంపిపి బండం పుష్పలత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బొమ్మాపూర్ గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## మృతుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

*కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుంభం రామిరెడ్డి ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలు వేసి నివాళులర్పించారు. రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో వారివెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, నరివెద్ది శ్రీనివాస్, జక్కు శ్రావణ్, లక్ష్మయ్య, కోట రమేష్, కన్నీరు స్వామి, పాగే రజాకర్, మహేష్, తాటి రాజకుమార్, చీర్ల బాపురెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బస్

**-వ్యక్తి మృతి**

*బయ్యారం, సెప్టెంబర్30, ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలోని విద్యాభారతి పాఠశాల బస్సు సోమవారం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనగా గౌరారం గ్రామానికి చెందిన సింగరబోయిన కృష్ణ(36) మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం మృతుడు టూ వీలర్ వాహనంపై మహబూబాబాద్ వెళ్తుండగా వెనుక నుండి విద్యాభారతి పాఠశాలకు చెందిన ప్రైవేట్ బస్సు బలంగా ఢీకొట్టడంతో కృష్ణ మృతిచెందినట్లు తెలిపారు. బాధితుల పిర్యాదు మేరకు బయ్యారం ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అదుపుతప్పి టిప్పర్‌ను ఢీకొట్టిన బైక్

**-వ్యక్తికి తీవ్ర గాయాలు**

*మహబూబాబాద్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:*



ద్విచక్ర వాహనం అదుపు తప్పి టిప్పర్‌ను ఢీకొట్టిన సంఘటన సోమవారం రాత్రి మున్సిపాలిటి పరిధిలోని మార్గదర్శి కళాశాల సమీపంలో చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం జెవి గ్రాఫిక్స్‌లో పనిచేస్తున్న జయ్యారం గ్రామానికి చెందిన వెల్ది నరేష్ రోజువారిగా పని ముగించుకొని తిరిగి జయ్యారం వెళ్తున్న క్రమంలో మహబూబాబాద్ శివారులో అదుపుతప్పి టిప్పర్‌ను ఢీకొట్టాడు. దీంతో తీవ్ర గాయాలపాలు కాగా అతన్ని వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

**-సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలగి ఉండాలి**

**-దేవరాంపల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**

*కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టరన మంతెన మౌనిక అన్నారు.



మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో సోమవారం డాక్టరన మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గునియా, మలేరియా, కలరా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. వారానికి రెండు రోజులు మంగళ, శుక్రవారాలు డ్రైడేలు పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వందన, హెల్త్ సూపర్ వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ టి.సమ్మయ్య, ఏఎన్ఎం పి.రచిత, ఆశాలు సరిత, జ్యోతి, లక్ష్మీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## మిషన్ భగీరథ గుంతల పూడ్చివేత

*కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పలు మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల్లో రోడ్డు దెబ్బతిన్న గుంతలలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ స్వంత ఖర్చులతో దగ్గరుండి గుంతలను పూడ్చి వేపించారు. ఈసందర్భంగా మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ సేవలను అభినందిస్తు కొనియాడారు. కార్యక్రమంలో కాటారం గ్రామ పంచాయతీ ప్రజలు, తదితరులు ఉన్నారు.

## సొసైటీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

**-పిఏసిఎస్ ఛైర్మన్ తోటపల్లి ప్రశాంత్**

*కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి(కె) బలోపేతానికి సమిష్టిగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిఏసిఎస్ ఛైర్మన్ తోటపల్లి ప్రశాంత్ కోరారు. సోమవారం సొసైటి సర్వసభ్య సమావేశం ఛైర్మన్ అధ్యక్షతన పిఏసిఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా సొసైటి అభివృద్ధి కోసం తీర్మాణాలను చేశారు. సొసైటి పటిష్టత కోసం పాటుపడాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీలో రూ.2లక్షలను ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా వర్తింపజేసే విధంగా ప్రభుత్వం ఆమోదించాలని తీర్మాణించారు. ప్రభుత్వ లావణి పట్టా భూములకు కూడా రైతు రుణాలను సొసైటీలో అందించే విధంగా చూడాలని సర్వసభ్య సమావేశంలో రైతులు కోరారు. సొసైటీకి సంబంధించిన విధివిధానాలను సక్రమంగా అమలు పరిచే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మాణించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, డైరెక్టర్‌లు చీమల సత్యం, జక్కుల అజయ్ కుమార్, ఐలి రాజబాబు, మారపాక రాజేశ్వరి, అయిత కృష్ణవేణి, బాసాని హిమాకర్, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బండి రమేష్, దండ్రు రాజయ్య, రైతులు రమేష్ రెడ్డి, సుధాకర్, సడవలి, సమ్మయ్య, పురుషోత్తం, రాజయ్య, మల్లయ్య, సొసైటీ సిఇఓ సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించిన ఏడిఏ శ్రీపాల్

*మహాముత్తారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో గల వరి పంట పొలాలను వ్యవసాయ శాఖ మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రస్తుత వాతావరణ దృష్ట్యా వరిలో ప్రధానంగా ఆకుచుట్టు పురుగు, బ్యాక్టీరియా ఎండకు తెగులు, మొగి పురుగు ఉధృతిని గమనించారు. ఆకుచుట్టు పురుగు, మొగిపురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రాములు లేదా(కొరజన్) క్లోరాంత్రనిలిప్రోలన 0.33ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే బాక్టీరియా ఎండకు తెగులు వలన వరి ఆకుల అంచులు ఎర్రబడుతున్నాయని, దీని నివారణకు ప్లాంటామైసిన్ 80గ్రాములు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 600గ్రాములు కలిపి ఒక ఎకరకు పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శివకృష్ణ, రైతులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**-కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు**

*కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం యొక్క కాలపరిమితి మార్చి 29తో ముగియనున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 24-మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంకు సంబంధించిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని కాటారం తహశల్దార్ ఎ.నాగరాజు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి ఓటర్ల నమోదు ప్రక్రియ ఈనెల 6వ తేదీతో ముగియనున్నట్లు తెలిపారు. కావున అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు అందరూ తమ ఓటు హక్కును షెడ్యూల్ ప్రకారం నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు ప్రక్రియ ప్రారంభం సెప్టెంబర్ 30, నమోదుకు చివరి తేదీ ఈనెల 6వ తేదీ, ముసాయిదా ఓటరు జాబితా నవంబర్ 23, జాబితాపై అభ్యంతరాల స్వీకరణ నవంబర్ 23నుండి డిసెంబర్ 9వరకు, ఓటరు తుది జాబితా ప్రచురణ డిసెంబర్ 30న అని తెలిపారు. దరఖాస్తులను నమోదు చేసుకొనుటకు ఆన్‌లైన్ యొక్క సంబంధిత వెబ్‌సైట్‌ను పరిశీలించాలని తహశీల్దార్ నాగరాజు కోరారు.

## కోటగుళ్లకు రూ.5వేలతో పూజా సామాగ్రి వితరణ

*గణపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లకు పరశురాంపల్లి ఓసి త్రీ గనిలో కాంట్రాక్టు కార్మికునిగా పని చేస్తున్న కర్రీ వాసు, అరుణ దంపతులు వారి కుమార్తె యోగిత జన్మదినం సందర్భంగా రూ.5వేలతో సోమవారం పూజా సామాగ్రిని అందజేశారు. మొదట ఆలయంలో స్వామివారికి వాసు, అరుణ దంపతులు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. కోటగుళ్లకు పూజా సామాగ్రిని అందజేసిన వాసు అరుణ దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మృతుడు రాజయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత

*గణపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని గాంధీనగర్ గ్రామానికి చెందిన ఇంజపెల్లి రాజయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి సోమవారం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎంపిటీసీ మారగాని శ్రీనివాస్ గౌడ్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ కాల్వ రామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొండపర్తి శంకరమూర్తి, పల్లెవేణి రాజయ్య, పల్లెవేణి కృష్ణ, తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, బొచ్చు స్వామి, రాజయ్య కుటుంబ సభ్యులు, ఇంజపెల్లి పెద్ద శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్, జంపయ్య తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ తెలంగాణ అస్థిత్వానికి నిదర్శనం

**-కాటారం కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత**

**-కస్తూరిభాలో ముందస్తు బతుకమ్మ సంబరాలు**

*కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ అద్దం పడుతుందని కాటారం కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. రంగు రంగుల పూలతో అందగా బతుకమ్మని పేర్చి అందరూ ఉయ్యాల పాటలతో బతుకమ్మ ఆడారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ..నేటి యువత బతుకమ్మ గూర్చి తెలుసుకోవాలని, బతుకమ్మలో ఉపయోగించే రంగు రంగుల పూలను అందంగా పేర్చినట్లుగా కష్టపడి ప్రతి విద్యార్థి తన జీవితాన్ని అందంగా నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీతతో పాటు, ఉపాధ్యాయినీలు విజయ, సరిత, అరుణ, నళిని, కవిత, శిరీష, లక్ష్మీ, మణిమాల, రాజమణి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కిరాణ వర్తక సంఘం కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కిరాణ వర్తక సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వారి కార్యాలయంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. అధ్యక్షునిగా మేకల పరశురాం, ప్రధాన కార్యదర్శిగా కళ్యాణపు రమేష్, కోశాధికారిగా పల్లె సంపత్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్‌గా తులసిగారి రవీందర్ ఎన్నికైనట్లు ఎన్నికల కమిటీ తెలిపింది. జిల్లా కేంద్రంలోని కిరాణ వర్తక సంఘం వ్యాపారులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున సంగెం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం శాంతి మండల సమాఖ్య మహిళా ప్రగతి భవనంలో నిర్వహించిన శాంతి మండల సమాఖ్య 18వ వార్షిక మహాసభలో పాల్గొని మహిళా సంఘాల పురోగతిపై పలు అభివృద్ధి అంశాలపై ఇష్టాగోష్టిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళా సంఘాలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మహిళా సంఘాలపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు అన్ని రంగాల్లో రాణించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన మరోసారి ఉద్ఘాటించారు. 1994 సంవత్సరానికి పూర్వం మహిళలు వంటింటికే పరిమితమై బయటకు రావాలంటే భయపడేవారని బాహ్య ప్రపంచం అంటే ఏమిటో వారికి తెలియని పరిస్థితులు ఉండేవని అందుకు భిన్నంగా డ్వాక్రా గ్రూప్ సంఘాలు ఏర్పాటు చేసుకున్న నేపథ్యంతోనే వీటితో పొదుపులు అలవర్చుకొని ఆదాయాన్ని పెంచుకుంటూ ఈ రోజు మహిళలు ఆర్థికంగా ఎదుగుతూ చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారన్నారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ఈ నేపథ్యంతోనే రాష్ట్రంలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తూ 2024-25వ వార్షిక బడ్జెట్‌లో మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని మహిళలు, ఆర్థికంగా బలోపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం వారికి ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని తెలిపారు. వార్షిక ప్రణాళిక ఆమోదంలో భాగంగా సంస్థాగత నిర్మాణం బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, మహిళా శక్తి అమ్మ ఆదర్శ కమిటీ బాధ్యతలను నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. శాంతి మండల సమాఖ్య మహిళా ప్రగతికి అవసరమైన నిధులను మంజూరి చేస్తానని మహిళలు పట్టుదలతో నిజాయితీతో పనిచేస్తే అభివృద్ధి సాధ్య పడుతుందని మహిళా సమైఖ్యాభివృద్ధికి తాను అన్ని విధాలుగా సహకరిస్తానని ఆయన తెలిపారు. మహిళ సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయిస్తున్నందుకు వాటిని సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదుగుతూ దేశంలోని ఇతర రాష్ట్రాలకు భిన్నంగా తెలంగాణ రాష్ట్ర మహిళా మనులు దిక్సూచిగా నిలువాలని ఆయన మహిళా సంఘాలకు ఈ సందర్భంగా సూచనలు చేశారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామీణ మంచినీటి సరఫరా సహాయకులకు నాలుగు రోజుల పాటుశిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాల్లోని మంచినీటి పైపుల నిర్వాహణ, వాటర్ నీటి సాంద్రత పరీక్షలు, క్లోరినైజేషన్ ప్రక్రియ, నీటిపారుదల పలు అంశాలపై ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నీటీ సరఫరా చేస్తున్న సహాయకులు స్వచ్ఛమైన నీటిని అందించాలని గ్రామాల్లో మిషన్ భగీరథ మంచినీటిపై నిరంతరం పైప్‌లైన్‌ల వెంట పర్యవేక్షించాలని ట్యాంకులను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ సురక్షితమైన మంచినీరు అందించాలని నల్లాల వద్ద నీళ్ల గుంతలు తీయకుండా చర్యలు చేపట్టాలని యదావిధంగా నల్లా కనెక్షన్‌ల క్రింద అండర్ గ్రౌండ్‌లలో పెద్ద హౌజులు కడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి మిషన్‌భగీరథ నీటిని అందించాలని, గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించి వంద శాతం మిషన్ భగీరథ నీటిని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపిడివో రవీందర్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ అనిల్‌కుమార్, డీపీఎం కిషన్, మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, శాంతి మండల సమాఖ్య అధ్యక్షురాలు వివిధ గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షురాల్లు సంఘ సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గీసుగొండ మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు శిక్షణ కార్యక్రమం

*పర్వతగిరి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ అధ్యక్షతన సోమవారం 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టు పనుల గుర్తింపు గురించి పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో అక్టోబర్ 2న గ్రామ సభలు నిర్వహించాలని లేబర్ బడ్జెట్ తయారు చేసి బడ్జెట్‌కు అనుగుణంగా ప్రతి గ్రామంలో 3 నుండి 4రోజులు టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిసెంట్లు అందరూ కలిసి ఉపాధి హామీ పనులు గుర్తించాలని చెప్పారు. ఉపాధి హామీ పథకంలో 266 రకా పనులు గుర్తించాలని తెలిపారు. అలాగే నర్సరీలో డిమాండ్ ప్రకార మొక్కలు పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్, ఏపీవో సుశీల్ కుమార్, ఈసీ రాజు, క్లస్టర్ టెక్నికల్ అసిసెంట్ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిసెంట్లు, ఫీల్డ్ అసిసెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జ తారకం,విజయభారతిలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ప్రజా హక్కుల నేత హైకోర్టు,సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అమరుడు బొజ్జ తారకం 8వ వర్ధంతి సభలో పాల్గొని తారకం మరియు ఇటీవలే పరమాపదించిన తారకం సతీమణి ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జ మాతృమూర్తి,తెలుగు అకాడమి డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలందించిన కిశే విజయభారతి చిత్రపటానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నివాళులర్పించారు.భార్యభర్తలు ఇద్దరు కూడా సమాజ హితంకోసమే పనిచేశారని అన్నారు.పౌరహక్కుల ఉద్యమాల్లో ఎంతో క్రియాశీలంగా పాల్గొంటున్న తారకంకి రాజకీయ నాయకుడిగానే కాకుండా రచయితగా కూడా మంచి పేరుందని తెలిపారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించిన గొప్ప నేతగా ఎమ్మెల్యే అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల పైడి తదితరులు పాల్గొన్నారు.అనంతరం హనుమకొండ పట్టణంలోని 8వ డివిజన్ కాకతీయ కాలనీ పేస్ కీ చెందిన కీ.శే.కర్మకొండ గోపాలస్వామి ఇటీవల మరణించగా సోమవారం వారి చిత్రపటానికి నివాళులర్పించి,బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు.ఎమెల్యే వెంట స్థానికనాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యూనివర్శిటీ మహిళా కళాశాలలో బతుకమ్మ సంబరాలు

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*



యూనివర్శిటీ మహిళా కళాశాలలో తెలంగాణ పూలపండుగ బతుకమ్మ సంబరాలు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలు కన్నుల పండువగా జరిగింది. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలుపాడి కోలాటం ఆడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొ.మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా నిర్వహించిన బతుకమ్మ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జి.మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.కవిత, కళాశాల అధ్యాపకులు డా.కె.భాగ్యలక్ష్మి, డా.ఎ.రవీందర్, డా.జ్యోత్స్న, అన్నపూర్ణ, డా.సుజాత, డా.రామ్మోహన్, డా.కవిత, డా.రాజేందర్, డా.విజయ, డా.జి.కవిత, డా.సంధ్య, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌లోకి పశువులను పంపకూడదు

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 30 ప్రభాతవార్త :*

కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలోకి పశువులను పంపించవద్దని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా గ్రౌండ్‌లో గడ్డిమందు స్ప్రే చేయడం జరిగిందని, కాబట్టి బర్రెలు, ఇతర జంతువులను గ్రౌండ్‌లోనికి పంపించకూడదని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. క్రీడా మైదానంలో క్రికెట్ ఇతర ఆటలు ఆడుకునే వారు కూడా వారం రోజుల పాటు మైదానంలోనూ ఆడకూడదని ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. ఈవిషయాన్ని గ్రౌండ్ లోనికి వచ్చేవారు గమనించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## మా విద్యా శాఖ మంత్రి ఎవరు?

### -అంటూ హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద విద్యార్థుల నిరసన

*ప్రభాతవార్త-బాలసముద్రం:*



సీఎం గారు...మా విద్య శాఖ మంత్రి ఎవరు? మా విద్యార్థుల సమస్యలు కనిపిస్తలేవా? అంటూ హన్మకొండ ఏకశిలా పార్క్ వద్ద విద్యార్థులు నిరసన చేశారు. పెండింగ్ స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ మరియు ఇతర విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని విద్యార్థులు ధర్నా చేశారు.

## ఇంటింటి జ్వరం సర్వే అందరూ సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

హనుమకొండ పట్టణంలోని 52వ డివిజన్ రామ్‌నగర్, బంజార కాలనీలో హనుమకొండ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు.సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ,వ్యాధిబారిన పడకుండా చూడటమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న 8 అర్బన్ పిహెచ్‌సిలలో మొత్తం 178 వైద్య శిబిరాలు జరుపుతున్నామని ఎమ్మెల్యే గుర్తు చేశారు.వార్డులలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న క్రమంలో అసంఖ్యాక దోమల వలన డెంగ్యూ బారినపడిన 69 మందిని ప్రత్యేక చికిత్స అందించడం జరిగిందన్నారు.ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ప్రభుత్వం ఈ క్యాంప్‌లను నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు లావూడ్య బాలు నాయక్, సుగుణకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మోహన్ నాయక్, బాను నాయక్, తిరుపతి నాయక్, రమేష్ నాయక్ మరియు వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రాపురం గ్రామ భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

**జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి.**

*ములుగు జిల్లా క్రైమ్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*

సోమవారం అదనపు కలెక్టర్ రెడిన్యూ సి. హెచ్. మహేందర్ జి తన ఛాంబర్లో ములుగు తహసిల్దార్ విజయభాస్కర్‌తో కలిసి రామచంద్రాపురం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మట్లాడుతూ రామచంద్రాపురం గ్రామానికి చెందిన భూ సమస్యల గుర్తింపు విషయంలో గతంలో దరఖాస్తులు స్వీకరించడం జరిగినదని, దాదాపు 500 పైబడిన దరఖాస్తులు కంప్యూటరీకరణ కూడా జరిగినదని తెలియపరచినారు. ప్రస్తుతం గతంలో దరఖాస్తులు చేయని రైతుల యొక్క భూసమస్యలను గుర్తించుటకు మరియు వారి నుండి మాత్రమే దరఖాస్తులను స్వీకరించుటకు గాను ప్రత్యేక బృందాలు రామచంద్రాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయితీల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద వుండి దరఖాస్తులను స్వీకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి తెలిపారు. ఈబృందాలు వారికి కేటాయించిన గ్రామ పంచాయితీల్లో 01.10.2024 నుండి 03.10.2024 వరకు పర్యటించి తదనంతరం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేస్తారని అన్నారు. ఆ నివేదికల ఆధారంగా సమస్యలను దశల వారిగా పరిష్కరించి భూమిపై హక్కులను కల్పించుటకు చర్యలు తీసుకోబడునని అన్నారు. కొన్ని అంశాలపై ప్రభుత్వంకు నివేదిక పంపడం జరుగుతుందని తెలిపారు.






# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

*ములుగు సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*



ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదధికా రులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపుకలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానికసంస్థలు ఇంచార్జీ సంపత్ రావులతో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. కొనన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ప్రజావాణిలో మొత్తం 51 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణిని, సిపిఓ ప్రకాశ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలలకు బంగారు భవిష్యత్తును ఇవ్వాలి

**హెచ్.ఎం తిరుపతి రెడ్డి**

**సోషల్ వర్కర్ జ్యోతి**

*ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :*




ములుగు మండలంలోని జడ్పీహెచ్ఎస్ మల్లంపల్లి లో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధులు శాఖ ములుగు వారి ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశల ఇంచార్జీ హెచ్.ఎం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బాలలు విద్యార్థి దశలో మంచి అలవాట్లు, మంచి గుణాలు అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని, వాటిని సాధించాలని సూచించారు. అదేవిధంగా ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేయాలని తెలిపారు. సోషల్ వర్కర్ జ్యోతి మాట్లాడుతూ ఫోక్సో చట్టం 2012 మరియు బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 చట్టాలపైన అవగాహన కల్పించారు. అదేవిధంగా బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక వేధింపులు నుండి గెలుపు చెందడానికి వారిలో మంచి అలవాట్లు నేర్చుకునే పద్ధతుల గురించి వివరించడం జరగింది. ఈ కార్యక్రమంలో నాగమణి, స్రవంతి, మౌనిక ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్‌లో

**సెయింట్ ఆథోనీస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ**

**విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన డీఈఓ, డిఎస్ఓలు**

*ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ 2024 లో సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ వారి ప్రతిభను ప్రశంసించారు. ఇట్టి విద్యార్థులకు డీఈఓ జి. పాణిని, ఎంఈఓ శ్రీనివాసులు అభినందన పత్రములు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యారవ కవితా రెడ్డి, డైరెక్టర్‌లు బొల్లం రవి, కందాల రమేష్, సానికొమ్ము వెంకటప్ప రెడ్డి, ఏళ్ల మధుసూదన్ లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# కోనో కార్పస్ మొక్కలను తక్షణమే తొలగించాలి

**బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు**

*ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :*





హరితహారంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా నాటిన కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని బిజేవైఎం జిల్లా అధ్యక్షులు రాయంచు నాగరాజు అన్నారు. ఈ మొక్కల వల్ల అలర్జీ, శ్వాసకోశ వ్యాధులు, అస్తమా, కిడ్నీల సమస్యలు మరి ముఖ్యంగా పిల్లల్లో వయసు మీద పడినటువంటి పెద్దలపై వీటి ప్రభావం అధికంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం గుర్తించి జిల్లాల వారీగా డీఆర్డీఓ విభాగాలను ఆదేశించి ఆ మొక్కలను తొలగించాలని చెప్పిందని పేర్కొన్నారు. అయినా ఇప్పటి వరకు జిల్లా కేంద్రంలోని బిట్స్ ప్రైవేటు పాఠశాలలో మాత్రం ఆ మొక్కలు అలాగే ఉండటం విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికే విద్యార్థుల సంఖ్య పాఠశాల విస్తీర్ణం కన్నా అధికంగా ఉందని, పుస్తకాల బ్యాగులతో రెండస్తులు విద్యార్థులు ఎక్కాల్సి రావడం వలన అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు.

# ఆకాశంలో అద్భుతం

**-ములుగు జిల్లా వెంకటాపురంలో వింత ఘటన**

*వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :*



ములుగు జిల్లాలో సోమవారం వింత ఘటన చోటు చేసుకుంది. ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల కేంద్రం ఆకాశంలో అద్భుత ఆసక్తికరమైన సంగటన సోమవారం జరిగింది. సోమవారం ఉదయం నుంచి ఆకాశంలో మేఘాలు ఉన్నప్పటికి సాయంత్రం వేళ మేఘాలలో కొద్ది క్షణాల్లో మార్పులు చోటుచేసుకుని ఏదో వస్తువు బ్లాస్ట్ పోయినప్పుడు వచ్చే కిరణాల్లాగా అద్భుత దృశ్యం కనిపించింది. పలువురు ఆకాశంలో ఏర్పడిన ఈ అద్భుత దృశ్యాన్ని తమ సెల్‌ఫోన్ కెమెరాల్లో బంధించారు. ఇది దేనికైనా సంకేతమా లేక మామూలుగా జరిగిందా అనే విషయంపై వెంకటాపురం మండలంలో తీవ్రంగా చర్చనీయాంశమైంది. కాగా ఆకాశంలో ఏలియన్స్ ప్రయాణించే ప్లైయింగ్ ఏరుకుంటూ వెళ్ళిందని, మరికొంతమంది అనుకుంటున్నారు. ఇటీవల భారీ వర్షాలు కారణంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో కిలో మీటర్ల మేర అటవీ ధ్వంసం అయిన సంఘటన చోటుచేసుక్నుని నాటి నుంచి అసలు ములుగు జిల్లాలో ఏం జరుగుతుందో అంటూ పలువురు చర్చించుకుంటూ ఉండగా నేడు అదే ములుగు జిల్లా వెంకటాపురంలో ఆకాశంలో మెరుపులు వెదజల్లే విధంగా విచిత్ర సంఘటన జరగడంతో అసలు ఏం జరుగుతుందో అంటూ పలువురు భయబ్రాంతులకు లోనవుతున్నారు. అసలు ఆకాశంలో జరిగిన ఈ విషయంపై పలువురు స్పష్టత ఇవ్వాల్సి ఉంటుందని ప్రజలు అనుకుంటున్నారు.

# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*



అప్పుల బాధ భరించలేక జనగాం రమేష్ (36) అనే యువరైతు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. గోవిందరావుపేట మండలం లక్ష్మీపురం గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. శనివారం నాడు ఉరి పెట్టుకొని బల్వ మరణానికి పాల్పడ్డారు. ఉరి వేసుకోవడాని చూసిన కుటుంబ సభ్యులు విడిపించి వరంగల్ ఎంజిఎం హాస్పిటల్‌కు శనివారం తరలించగా రెండవ రోజు ఆదివారం మూడు గంటల సమయంలో చికిత్స పొందు మృతి చెందాడు. మృతి చెందిన రమేష్‌కు ఎకరం సొంత వ్యవసాయం భూమితో పాటు మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకొని వరి పంటను సాగు చేస్తున్నారు. గత సంవత్సరం పంటల దిగుబడులు రావడం లేదు. కనీసం పెట్టుబడులు కూడా దక్క పోవడంతో, అప్పులు ఎలా తీర్చాలి అన్న బెంగతో పెట్టుబడికి చేసిన అప్పులు పెరిగి పోవడంతో అవి కట్టలేక మనస్థాపంచెంది ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు భార్య కౌసల్య పిల్లలు సీతారామ్, కార్తీక్, కౌశిక్ ఉన్నారు. రమేష్ మరణంతో లక్ష్మీపురం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వం ఆదుకోవాలని లక్ష్మీపురం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# మచ్చాపూర్ గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండంలోని మచ్చాపూర్ గ్రామంలో లక్నకవరం శక్తి కేంద్రంలో 100వ బూతు అధ్యక్షులు నీరటి కుమార్ ఆధ్వర్యంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు బూరుగుల చంద్రమౌళి, బిజెపి సభ్యత్వ ప్రముఖ కుమ్మరి కుంట సదానందం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు హాజరై కార్యకర్తలతో మాట్లాడుతూ భాజపా మోదీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, దేశం బాగుండాలంటే భాజపాకు పట్టం కట్టాలన్నారు. కార్యకర్తలు పార్టీకి ప్రాణం లాంటి వారిని భాజపాలో పార్టీ సభ్యత్వం కోసం ఇంటింటా ప్రచారం చేశారు. మోడీ ప్రవేశ పెట్టిన వివిధ రకాల పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ విస్తరణలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో కాటాపురం ఆరోగ్య కేంద్రానికి ప్రసంశలు ....!

**ప్రతి రోజు కిక్కిరిపోతున్న ఆస్పత్రి**

**విసుగు చెందకుండా వైద్యులు, సిబ్బంది నిరంతర సేవలు**

**ఈ ఆరోగ్య కేంద్రం ఇంకా అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టాలి**

**డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలభారినుండి పాడుతున్న వైద్యులు**

**8 గ్రామ పంచాయతీ ప్రజలు కాపాడిన ఆస్పత్రి వైద్యం**

*తాడ్వాయి, మేడారం 30, (ప్రభాతవార్త):* మారుమూల గ్రామాల ప్రజలకు సేవలందించడంలో ఈ ఆరోగ్యకేంద్రం జిల్లా స్థాయిలోనే ప్రసంశలు అందుకుంటుంది. ఈ ఏడాది వర్షాకాలం రాక ముందు నుండే సీజనల్ వ్యాధులు ప్రబలాయి. డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలతో మన్యం ప్రజలు మంచం పట్టారు. మండలంలోని కాటాపురంలోని ఆరోగ్య కేంద్రం ప్రజలకు చేరువలో ఉంది. ఈ సారి



కాటాపురం ఏరియాలో ఏ గ్రామంలో చూసినా ఏ ఇంటి తలుపు తట్టినా విష జ్వరాలు , డెంగ్యూవంటి వాటితో అనారోగ్యానికి గురైన వారే ఉన్నారు. గతంలో ఎన్నడూ కూడా జ్వరాలు పెద్ద మొత్తం లో గ్రామాల్లో ప్రబలలేదు. కుండపోత వర్షాలు, గ్రామాల్లో దోమల బెడద బాగా పెరిగింది. పారిశుద్యం ఎక్కడికక్కడే నిల్వ ఉంది. దీంతో ప్రజలకు సీజనల్ వ్యాధులు అలుముకున్నాయి.

**ప్రతిరోజు జ్వర పీడితులతో కిక్కిరిసిన ఆస్పత్రి :**

ప్రతి రోజు జ్వర పీడితులతో వైద్యం కోసం అనేక మంది రోగులు ఆరోగ్యకేంద్రానికి వెళ్లేవారు. అనారోగ్యానికి గురై ప్రజలు నగవలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ వదుల సంఖ్యలో వచ్చి ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యేవారు. డా. రంజిత్, సిబ్బంది, స్టాఫ్ నర్స్ అప్రమత్తమై వైద్య సేవలు అందించేవారు. కాటాపురం, బెస్తగుంపు, ఎస్సీ కాలనీ, ఐలాపురం ఏరియాలతో పాటు దామరవాయి, చింతలగుంపు, ఏరియాల నుండి కూడా వైద్యం చేయించుకునేందుకు వచ్చేవారు. రెండు, మూడు రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని జ్వరాలు తగ్గిన తరువాత వెళ్లేవారు. వైద్యులు, సిబ్బంది కూడా విసుగు చెందకుండా వైద్యం అందించేవారు. జ్వరాలు విషమించిన పేషెంట్లను ములుగు ఆస్పత్రికి పంపే వారు. ఇలాంటి వైద్యాధికారి జిల్లాలోనే ఏ మండలంలో లేరని, మా ఆస్పత్రికి ఇటువంటి వైద్యాధికారి మా ఆస్పత్రికి రావడం ఎంతో అదృష్టమని అంటున్నారు.

**వేలాది మంది రోగుల ప్రాణాలను కాపాడిన ఆస్పత్రి :**

విష జ్వరాలతో వేలాది మంది రోగులు అనారోగ్యంతో అవస్థలు పడుతున్నారు. ఆస్పత్రిలోని వైద్యులు, సిబ్బంది ఎనలేని సేవలు అందిస్తున్నారు. ఎంత అలసట వచ్చినప్పటికీ ఓర్పుకొని రోగులు జ్వరాల భారిన పడకుండా వైద్య సేవలందిస్తున్నారు. కాటాపురంతో పాటు దామరవాయి, జగ్గారం, గ్రామాల్లోని ప్రజలు అభినందిస్తున్నారు. కాటాపురం ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్ దేవుడని, పేషెంట్లకు ధైర్యం చెబుతున్నారు. అందువల్లే ప్రజలతోనే కాకుండా జిల్లా స్థాయిలో ప్రసంశలు అందుకుంటున్నారు. జిల్లా అధికారులు కూడా ఈ ఆస్పత్రి సేవలను కొనియాడుతున్నారు.

# విద్యార్థినులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

*హన్మకొండ జిల్లాబ్యూరో- (ప్రభాతవార్త):* విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు ఆరోగ్య కార్డుల పంపిణీ, ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపి కడియం కావ్య ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతో పాటు ఆరోగ్యం వ్యక్తిగత శ్రద్ధ ఎంతో అవసరమని అన్నారు. ప్రతి విద్యార్థిని ఆరోగ్యం కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పౌష్టికా ఆహారాన్ని, భోనంలో ఉండే విధంగా విద్యార్థినులు చూసుకోవాలన్నారు. జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, సహజసిద్ధమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. రక్తహీనత, థైరాయిడ్, తతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యార్థినులకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కరోనా అనంతరం పరిస్థితులలో శారీరక, మానసిక పరిస్థితులలో మార్పులు వస్తున్నాయని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు విద్యార్థుల



ప్రవర్తన మార్పులను గమనించి తదనుగుణంగా వైద్య సహాయాన్ని అందించాలన్నారు.

**-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ....:**

పాఠశాలలో చదువుకున్న రోజులు మధురస్మృతులుగా నిలిచిపోతాయని అన్నారు. హాస్టల్లో చదువకుంటున్న విద్యార్థినులు స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. విద్యార్థులు చదువుకు చదువులతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. పాఠశాల విద్యార్థులు క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, స్కిప్పింగ్ తదితర క్రీడా సామాగ్రిని అడిగారని రూ. 40వేల విలువైన క్రీడా వస్తువులను ఈ సందర్భంగా అందజేస్తున్నట్లు తెలిపారు.

**- రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మాట్లాడుతూ....:**

కస్తూర్బా పాఠశాల ఇంటర్మీడియట్ వరకు ఉందని, ఈ పాఠశాలను డిగ్రీ కళాశాల స్థాయి వరకు ఎంపీ, ఎమ్మెల్యేలు తీసుకెళ్లాలని కోరారు. విద్యార్థినీలకు హెల్త్ కార్డులను పంపిణీ చేయడం మంచి ఆలోచన అని పేర్కొన్నారు.

**-హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ....:**

విద్యార్థినులు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటే వైద్య సహాయం తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యానికి సంబంధించిన సమగ్ర వివరాలతో కూడిన హెల్త్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఈ పాఠశాలలో ప్రత నెల 15 నుంచి 20వ తేది వరకు విద్యార్థినీల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను తల్లిదండ్రులకు కూడా తెలిసే విధంగా హెల్త్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినిలు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు హెల్త్ కార్డులు ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వాసంతి, డీఎంహెచ్‌వో డా.లలితదేవి, తహసీల్దార్ విక్రమ్, ఇతర అధికారులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# వేయి స్థంబాల దేవాలయంలో స్వచ్ఛతహీసేవ

**-మైభారత్ ఆధ్వర్యంలో**

**ఉత్సాహంగా పలు కార్యక్రమాలు**

*హన్మకొండజిల్లాబ్యూరో- (ప్రభాతవార్త):* స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) ఆధ్వర్యంలో చారిత్రాత్మక పుణ్యక్షేత్రం వేయి స్థంబాల దేవాలయంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మై భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల నాయకత్వంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్



నూరునేని, కేంద్ర పురావస్తు శాఖ ఉమ్మడి జిల్లా అధికారి మల్లేషం ముఖ్య అతిథులుగా పాల్గొని స్వచ్ఛతహీసేవ ర్యాలీ, వేయి స్థంబాలు దేవాలయంలో స్వచ్ఛ భారత్ నిర్వహించడంతో పాటుగా పరిశుభ్రత గురించి భక్తులకు అవగాహన కల్పించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్, కార్యక్రమ కోఆర్డినేటర్ ఎం.రాము, ఆధ్వర్యంలో సుమిరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలోని వివిధ చోట్ల స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి చెత్తను శుభ్రం చేశారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా స్వచ్ఛతహీసేవ కార్యక్రమంలోపాల్గొన్న విద్యార్థులకు మై భారత్ యొక్క నూతన పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా అధికారి అన్వేష్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్‌నూరునేని, కేంద్ర పురావస్తు శాఖ ఉమ్మడి జిల్లా మల్లేషం, అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్యక్రమ కోఆర్డినేటర్ ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

# చేయూత ఫౌండేషన్‌కు దక్కిన అరుదైన గౌరవం

*వెంకటాపురం అర్బన్, (ప్రభాతవార్త) :*



ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలానికి చెందిన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిండె సాయిప్రకాష్‌కు అరుదైన గౌరవం దక్కింది. తాను చేస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇటీవల ప్రభుత్వం చే రెండు అవార్డులు పొందిన ఫౌండేషన్‌కు ఈ నెల 29న హైద్రాబాద్ కోటిలోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియం నందున ఆసియా వేదిక్ అంతర్జాతీయ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి సొసైటీ ఇండియా ఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో జరిగే సంయుక్త కార్యక్రమాల్లో చేయూత ఫౌండేషన్ గౌరవ సోషల్ సర్వీసెస్ డాక్టర్ అవార్డు, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఆఫ్ ఇండియా తరుపున భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డుల్ బ్లడ్ డోనర్ మోటివేటర్ సోషల్ యాక్టివిటీ అవార్డును ఫౌండేషన్ సహాయకుడు బట్టి విజయ్ బ్లడ్ ఆర్గనైజర్ మోటివేటర్ అవార్డు అందుకోవడం జరిగింది. కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

**ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అఫ్రిన్, డా సుమలత**

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 30, (ప్రభాతవార్త):*



గర్భిణులు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐడిసిఎస్ సూపర్‌వైజర్ అఫ్రిన్, డా సుమలత సూచించారు. పోషణ పక్షం ముగింపు రోజులలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ఆకులవారిఘన్‌పురం-3 సబ్ సెంటర్‌లో బరువు తగ్గు, ఎత్తు, ఎత్తుకు తగిన బరువులేని పిల్లలకు బాలామృతం ప్లస్ ఇచ్చేందుకు అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బరువుకు తగిన ఎత్తు లేని పిల్లలు, రక్త హీనత కలిగి ఉన్న బాలింతలు, గర్భిణులకు ప్రత్యేక పోషణ అందించాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలన్నారు. ప్రతి శిశువును అంగన్‌వాడిలో చేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

*హన్మకొండజిల్లాబ్యూరో- (ప్రభాతవార్త):*



ప్రజావాణిలో వివిధ సమస్యలతో కూడిన ప్రజా ఫిర్యాదులపై అధికారులు త్వరితగతిన పరిష్కార మార్గాలను చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకటరెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలు సమస్యల వినతులను అదనపు కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు 158 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజావానిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో వై.గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ కే.నారాయణ, సీపీవో సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## విద్యాప్రధాతగా నిలుస్తున్న గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ సుబ్బారావు

### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**ఖానాపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యా ప్రధాతగా నిలుస్తున్న గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ సుబ్బారావు సేవలు ప్రశంసనీయమైనవని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో రూ.2లక్షల విలువైన పుస్తకాలను గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సుబ్బారావు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు ప్రైవేటు విద్యాసంస్థలు ఉండి కూడా ఎలాంటి పక్షపాతం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యాసించే విద్యార్థులకు తన సేవలందించడం గొప్పవిషయమన్నారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా, ప్రభుత్వ పాఠశాల నుండి విద్యావేత్తగా ఎదిగిన పూర్వ విద్యార్థిగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సుబ్బారావు చేస్తున్న విద్యా సేవలను ఆయన కొనియాడారు. తల్లి, తండ్రి, గురువు మాత్రమే సమాజ నిర్మాణ కర్తలని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం తెలంగాణలో తమ ప్రభుత్వ అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సీడీఎఫ్ నిధులతో ప్రాథమిక పాఠశాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఖానాపురం జిల్లా పరిషత్ పాఠశాలకు కూడా ల్యాబోరేటరీ కోసం ఒక రూమ్‌తో పాటు పరికరాలు తాను అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీను, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బత్తిని రాజేందర్, మాజీ జడ్పిటిసి జగన్‌రెడ్డి, నాయకులు వెంకటప్రసాద్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదర్శవాణి పాఠశాలలో బతకమ్మ వేడుకలు

**దుగ్గొండి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



మండల కేంద్రం ఆదర్శవాణి పాఠశాలలో సోమవారం విద్యార్థులు ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రవి, డైరెక్టర్ బిక్షపతి, ప్రిన్సిపాల్ మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

### జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ

**ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

రామచంద్రాపురం గ్రామ భూ సమస్యల పరిష్కారానికి జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ ప్రత్యేక కార్యచరణ రూపొందించారు. ఈ మేరకు ఆయన ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్ తో కలిసి రామచంద్రాపూర్ గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల విషయంలో గతంలో దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, దాదాపు 500 పై బడిన దరఖాస్తులు కంప్యూటరీకరణ కూడా జరిగినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం గతంలో దరఖాస్తులు చేసుకోని రైతుల యొక్క భూ సమస్యలను గుర్తించుటకు మరియు వారి నుండి మాత్రమే దరఖాస్తులను స్వీకరించుటకు గాను ప్రత్యేక బృందాలు రామచంద్రాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీల్లో కార్యాలయాల వద్ద ఉండి దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ తెలిపారు. ఈ బృందాలు వారికి కేటాయించిన గ్రామ పంచాయతీ ల్లో అక్టోబర్ 1వ తేదీ నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు పర్యటించి తదనంతరం చేపట్టాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేస్తారని అన్నారు. అట్టి నివేదికల ఆధారంగా సమస్యలను దశల వారిగా పరిశీలించి భూమి పై హక్కులను కల్పించుటకు చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## అంకితభావం గల గురువులు విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోతారు




**గార్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**

చేసిన పనిలో నిబద్దత, విద్యార్థుల భవిష్యత్ కోసం ఆరాటపడే గురువులు అందించి విద్య విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిలో నిలిచిపోతారని మాజీ మండల విద్యాశాఖ అధికారి గుడి రాంప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యు.డి.వి.ఎస్ రత్నకుమార్ పదవీ విరమణ సందర్భంగా సోమవారం స్థానిక పాఠశాలలో మాచర్ల సుందర్‌కుమార్ అధ్యక్షతన పదవీవిరమణ, వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఆయన పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతిఒక్కరికి విరమణ సాధారణమేనని, దేశభవిష్యత్ తరగతిగది లోనే నిర్ణయించబడుతుందని, ఉత్తమ పౌరులను అందించే ఘనత ఒక్కగురువుకే ఉంటుందని, సమాజానికి దిశదశ దిక్సూచి ఉపాధ్యాయుడేనన్నారు. వృత్తిలో చేసిన కృషి భవిషత్ తరాలకు నిలిచిపోతుందని, అంకితభావంతో వృత్తికి న్యాయం చేయాలని కోరారు. వృత్తిలో చేసిన సేవలకు గాను చూపిన ఆత్మీయ సన్మానంనకు గ్రహిత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు యు.డి.వి.ఎస్ రత్నకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు బండి నరసింహారావు, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, మాళోత్‌శివ, భాస్కర్, వెంకటేశ్వరరావు, బాజీ, చింతనిప్పురమేష్, వీరస్వామి, ముల్కనూరు, గార్ల కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసులు, పోట్ల నాగేశ్వరావు, పుల్లూరు హెచ్ఎం సురేష్‌బాబు, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారిని ఉషా, ఉపాధ్యాయులు ఎం. వెంకటేశ్వరావు, వెంకటరెడ్డి, సురేష్‌రెడ్డి, పిఎన్‌స్వామి, వెంకటేశ్వర్లు, మంజుల, రజని, విశ్రాంత ఉపాధ్యాయులు వజ్రం నాగేశ్వరావు, ఎడ్ల అప్పయ్య, విద్యార్థులు, తదితరులున్నారు.

## పేదలను విస్మరిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

### -సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్




**కురవి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని తట్టుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సిపియం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామిని కూడా అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. రైతులందరికి రెండు లక్షల రుణమాఫి చేస్తామని అమలుచేయలేదని కేవలం 40శాతం మంది రైతలకంటే ఎక్కువ ఎవరికి మాఫి కాలేదన్నారు. అదేవిధంగా ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామాల్లో, పట్టణాల్లో హెల్త్‌క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్నారు. ఈ మహాసభలో ఆకుల రాజు, నక్క సైదులు, కోటయ్య, మల్లయ్య, వీరయ్య, సుశీల, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి డిఎస్సి సర్టిఫికెట్ వెరిఫికెషన్

**మహబూబాబాద్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**

జిల్లా సెలక్షన్ కమిటీ రిక్రూట్‌మెంట్ ద్వారా 381పోస్టులకు గాను సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని స్థానిక ఫాతిమా హైస్కూల్లో 1:3 ప్రకారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. డిఎస్ఈ హైద్రాబాద్ వారితో అభ్యర్థులకు వ్యక్తిగతంగా మెసేజ్‌లు గాని, మెయిల్స్ గాని పంపబడుతాయని మెసేజ్ వచ్చిన వారు మాత్రమే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని తెలిపారు. అక్టోబర్ 1 నుండి 5వరకు ఈ వెరిఫికేషన్ ఉంటుందని ఈ వెరిఫికేషన్‌కు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు రెండు జిరాక్స్ సెట్‌లు తీసుకరావాలని సూచించారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు.



## వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించాలి

### -సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**

తెలంగాణ బిసి వెల్ఫేర్, రెసిడెన్షియల్ పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక మహాత్మ జ్యోతి బాపులే బిసి వెల్ఫేర్ పాఠశాలను సందర్శించి వంటశాల, డైనింగ్‌హాల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈగలు వాలకుండా చూడాలని, శుభ్రమైన వేడి ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలన్నారు. డ్రైనేజీని శుభ్రపరుచాలని, మురుగుదొడ్లను ఎప్పటి కప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించి సీజనల్ వ్యాదులు దరిచేరకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వాలియా, కళాశాల ప్రిన్సిపల్ రాజేష్, స్టాఫ్ నర్స్ శృతి, హాస్టల్ వార్డు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# బండారుపల్లి పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

### చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామి దాసు

**ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బండారుపల్లి గ్రామంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాసు హాజరై మాట్లాడారు. ఫోక్సో చట్టం గురించి, మోటార్ వెహికిల్ చట్టం గురించి, బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి, బాలకార్మిక చట్టాల గురించి మరియు ఉచిత న్యాయం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎం. అమృత్ రెడ్డి, ఉపాధ్యాయులు రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

## నగర మేయర్ గుండు సుధారాణి

## కమిషనర్‌తో ఏర్పాట్లపై సమీక్ష

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



సద్దుల బతుకమ్మకు దసరాల ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం జిడబ్ల్యుఎంసి కౌన్సిల్ హాల్‌లో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకుని బల్దియా నగర వ్యాప్తంగా 66 డివిజన్‌లలో చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత విభాగాల అధికారులతో జరిగిన సమావేశంలో కమిషనర్ అశ్విని తానాజీ, వాకడేతో కలసి మేయర్ సమీక్ష నిర్వహించారు. సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. బల్దియా ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరదల్లో క్షేత్రస్థాయిలో సమిష్టిగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందిని మేయర్ అభినందించారు. ఇదేస్ఫూర్తితో దసరా, బతుకమ్మ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని కోరారు. మేయర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఎంతో భక్తిశ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ జరుపుకుంటారని వారి సౌకర్యార్ధం అవసరమయ్యే ఏర్పాట్లు చేయాలన్నారు. బల్దియా వ్యాప్తంగా బతుకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును, రహదారిపై గుంతలు పూడ్చాలని, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం, తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువుల్లో గుర్రపు డెక్క తొలగించాలన్నారు. ఆయా పనులు వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. బతుకమ్మల నిమజ్జనం నిమిత్తం బల్దియా పరిధిలోని చిన్నవడ్డేపల్లి, కట్టమల్లన్న ఉర్సు, గ్టుట రంగ లీలా మైదానం, తోట మైదానం, శివనగర్ గ్రౌండ్, రంగసాయిపేట, ఖిలా వరంగల్, బేస్తం చెరువు, మామునూరు పెద్ద చెరువు, బంధం చెరువు, భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల గుడి, మెట్టుగుట్ట, పద్మాక్షి దేవాలయం, మడికొండ చెరువు, తదితర చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు అక్టోబర్ 4వ తేదీలోపు పూర్తి కావాలని ఆదేశించారు. కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ బల్దియా ఆధ్వర్యంలో ఎటువంటి లోటుపాట్లకు, నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సిఎంహెచ్ఓ డా.రాజేష్, ఎస్సీలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, ఇన్‌ఛార్జి సిపి రవీందర్, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి, శానిటేషన్ , ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇటీవల బల్దియా ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై నిర్వాహకులు అసహనం వ్యక్తం చేయడంతో పాటు అనేక విమర్శలు వచ్చాయి. అదేవిధంగా రానున్న సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లను మహిళలకు, ఉత్సవ నిర్వాహకులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ఏర్పాట్లపై ఎటువంటి దృష్టి పెడతారో వేచి చూడాల్సిందే.

## వరంగల్ వార్త



# గ్రీవెన్స్ ఫిర్యాదులకు త్వరగా పరిష్కారం చూపండి

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

ప్రజావాణి ఫిర్యాదులకు త్వరగా పరిష్కారం చూపాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించి వాటి పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఫిర్యాదుల్లో ఇంజనీరింగ్ 21, హెల్త్ అండ్ శానిటేషన్ 10, ప్రాపర్టీ టాక్స్ 04, టౌన్‌ప్లానింగ్ 40, ఎలక్ట్రికల్ 01 మొత్తం 76 స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈలు ప్రవీన్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, బయలాజిస్టు మాధవరెడ్డి, హెచ్ఓ రమేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, టిపిఆర్ఓ కోలా రాజేష్, కుమార్‌గౌడ్, ఇన్‌ఛార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్‌లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, టిఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు అయ్యేలా చేయాలి

**దుగ్గొండి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని మండల ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైద్యపరీక్షలు చేశారు. బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం రవాణా సౌకర్యం, పారితోషికం, మందులు పంపిణి చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తారన్నారు. గర్భిణీ స్త్రీలకు పలు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పీహెచ్ఎన్ మనోజ, హెచ్‌వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, ఫార్మసిస్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం జిల్లా యూత్ కన్వీనర్‌గా ప్రణీత్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా యూత్ కన్వీనర్‌గా మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన న్యాయ విద్యార్థి కల్లెపు ప్రణీత్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర నియామక ఇంచార్జి చందమల్ల సుధాకర్ ఇతనిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, చట్టాలపై అవగాహన కలిగి ఉన్న వ్యక్తిగా గుర్తించి జిల్లా యూత్ కన్వీనర్‌గా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రణీత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందున, సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా ప్రయత్నం చేస్తూ, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, బాధ్యాతాయుతంగా ఉంటానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గర్జె శ్యాంప్రసాద్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు కరుణాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చెట్బఓయిన విద్యాసాగర్‌లకి కృతజ్ఞతలు తెలిపారు.

# చేసే పని విధానాన్ని బట్టి గుర్తింపు

## -ఎంఈఓ సారయ్య

**నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**



నర్సంపేట మండలంలోని ముత్యాలమ్మ తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన ఎంఈఓ వెంకటస్వామి పదవివిరమన సోమవారం నిర్వహించగా ముఖ్య అతిథిగా మండల అధికారి సారయ్య ప్రత్యేక ఆహ్వానితునిగా విచ్చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పనిచేసే తీరును బట్టి గ్రామస్తుల ఆధార అభిమానాలు పొందుతారన్నారు. నిరుపేద పేద వర్గాల విద్యార్థుల అభివృద్ధికి పనిచేసి పదవి విరమణ పొందుతున్న వెంకటస్వామి గ్రామస్తుల ఆదరాభిమానాలను అందుకున్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు గుంటి రామచందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శి కక్కర్ల కృష్ణమూర్తి, నర్సంపేట మండల అధ్యక్షులు ఎస్కే సర్దార్, వివిధ మండలాల బాధ్యులు భద్రయ్య, యాకయ్య, జాను నాయక్, దార్లరవీందర్, కునమల్ల కొమ్మాలు, కుమార్ స్వామి, రఘుపతి, జాన్ నాయక్, గొర్రె రామస్వామి, జెట్టి రవి, మురళీ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పలు పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మండల విద్యాశాఖాధికారి బైరి సరళ సోమవారం మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ మేరకు మండలంలోని గుడ్ షెప్పర్డ్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల పాపయ్యపేట హైస్కూల్‌లను సందర్శించా రికార్డులను రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే యూ డైస్ ఫార్మాట్‌ను ఎంఆర్‌సి కార్యాలయంలో అందించాలని ఫార్మటివ్ 1 మరియు 2 రిజెల్ట్‌ను ఆన్లైన్‌లో త్వరగా అప్లోడ్ చేయాలని తెలిపారు. రాష్ట్రవిద్యా శాఖ వారి ఆదేశాలను పాటించాలని సెలవులలో పాఠశాలను నడుపకూడదు అని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు న్యాస్ మోక్ టెస్ట్ రిజల్ట్‌ను, ఫార్మటివ్ 1అండ్ 2 టెస్ట్‌ల మార్కులను త్వరగా అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట్ కాంప్లెక్స్ హెచ్ఎం బోయినపెల్లి ప్రభాకర రావు, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, కుమారస్వామి, శాంతా మేరీ, శ్రావణ్, రవీందర్, యాకుబ్, శేఖర్ బాబు, సీఆర్పీ బాలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా అధికారులతో సమీక్ష

**- శాఖల వారీగా పూర్తివివరాల నివేదిక సమర్పించాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
కలెక్టరేట్‌లోని అన్నిశాఖల వారీగా బయోమెట్రిక్ అటెండెన్స్‌కోసం పూర్తి వివరాల నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆయాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులందరితోకలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్‌లోని అన్ని శాఖల వారీగా బయోమెట్రిక్ అటెండెన్స్‌కోసం పూర్తి వివరాల నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. అధికారులందరూ ఎటువంటి పొరపాట్లు జరగకుండా అంకితభావంతో పనిచేయాలని, ఫీల్డ్ లెవల్‌సందర్శన తప్పనిసరి చేయాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీలు, ఆస్పత్రులు తదితరలను పర్యవేక్షించాలని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. అలాగే ఫీల్డ్ విజిట్ నివేదికను ప్రతినెల 5వ తేదీ వరకు సీపీఓ ద్వారా సమర్పించాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పైలెట్ ప్రాజెక్టు కింద డిజిటల్ హెల్త్‌కార్డుల సర్వేకోసం మూడు నియోజకవర్గాల వారీగా రెండు ఒకటి గ్రామాలను వార్డులను ఎంపిక చేస్తామని, అందుకు తగిన చర్యలు ప్రణాళికాబద్దంగా రూపొందించుకోవాలన్నారు. సర్వేకొరకు నోడల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, మండల గ్రామ ప్రత్యేక అధికారులను నియమిస్తామని సూచించారు. అలాగే దసరా తరువాత ఖరీఫ్ సీజన్ ధాన్యం కొను గోలు మొదలవు తున్నందున ముందు గానే అందుకు తగినట్లు అన్ని చర్యలు చేపట్టాలని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ ఆఫీసు మేనేజ్మెంట్ టూపై అన్నిశాఖల వారీగా డేటా ఎంట్రీ ఆపరేటర్ల కు, జూనియర్ అసిస్టెంట్‌లకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన శాఖాపరమైన కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్షా సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీఓ వసంత, సీపీఓ ఎల్.శ్రీనివాస్, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## నిరుపేద విద్యార్థినికి ఎమ్మెల్యే కడియం చేయూత

*చిల్పూరు, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :*



చిల్పూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కుసుమ శ్రీవల్లికి ఇంజనీరింగ్ చదవడానికి సరైన ఆర్థికస్థోమత లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి వెంటనే ఎమ్మెల్యే విద్యార్థిని చదువుకు అవసరమైన కళాశాల ఫీజును కడియం ఫౌండేషన్ ద్వారా అందిస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గతంలో బీటెక్ మొదటి సంవత్సరం కళాశాల ఫీజు రూ.35వేలు అందచేసిన ఎమ్మెల్యే ఇప్పుడు బీటెక్ రెండవ సంవత్సరానికి సంబంధించిన కళాశాల ఫీజును విద్యార్థిని శ్రీవల్లికి అందచేశారు. ఈసందర్భంగా విద్యార్థిని ఆర్థికపరిస్థితిని అర్థం చేసుకుని చదువుకు ఆర్థికసాయం అందచేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, కడియం ఫౌండేషన్‌కు విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఇసుకట్రాక్టర్ పట్టివేత

*రఘునాథపల్లి, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :*
అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుకట్రాక్టర్లు పట్టుకొని వ్యక్తిపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నిడిగొండ గ్రామానికి చెందిన కానుకుంట్ల లక్ష్మణ్ ఎలాంటి అనుమతులు లేకుండా నిడిగొండ వాగునుంచి ట్రాక్టర్లో ఇసుక నింపుకొని మండలకేంద్రానికి వస్తుండగా వాహనాల తనిఖీలో భాగంగా ఇసుకతో వస్తున్న ట్రాక్టర్‌ను ఆపి ఇసుకకు సంబంధించిన అనుమతులను చూపాలని పోలీసులు తెలుపగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :*



ప్రజావాణిలో ఆర్జీదారుల పెండింగ్ దరఖాస్తులను ఆయా సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పెండింగ్‌లో మిగిలిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలపై 47దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రజలనుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, డీఆర్‌డీవో వసంత, డీఈఓ కె.రాము, జిల్లాపౌరసరఫరాల అధికారిణి దీడబ్ల్యుఓ జయంతి, డీఏవో, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రత్యామ్నాయం చూపించాలి

**- హైడ్రా తరహా వ్యవస్థ గ్రామస్థాయిలో ఉండాలి**

*పాలకుర్తి, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :*




పాలకుర్తి మండల కేంద్రంలో అక్రమ నిర్మాణాలను కూల్చి వేసేందు కు ఉపయోగిస్తున్న హైడ్రా లాంటి వ్యవస్థను గ్రామ స్థాయి లో తీసుకరావాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అధ్యక్షత వహించగా రమేష్ రాజా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వాటిని కూల్చివేయడం సరైన చర్యలని, ఐతే నిరుపేదల నిర్మాణాలను తొందరపడి కూల్చివేయవద్దని ప్రభుత్వానికి సూచించారు. అత్యంత నిరుపేదలను గుర్తించి వారికి ప్రత్యామ్నాయం చూపించాలని, ఆ తరువాత వాటిని తొలగించాలన్నారు. పెట్టుబడిదారులు, పెత్తందారులు, రాజకీయ భూకబ్జాదారులు ప్రభుత్వ భూములను, చెరువులను కుంటలను ఆక్రమించి కోట్లకు పడగలెత్తారని అన్నారు. చెరువులు ఆక్రమించి అక్రమ వెంచర్లు చేసి అక్రమ రిజిస్ట్రేషన్ల ద్వారా ప్లాట్లు విక్రయించి పేదలకు అన్యాయం చేశారని తెలిపారు. అటువంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాసమస్యల పరిష్కారంకోసం రానున్న రోజుల్లో ప్రజలను సమీకరించి ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎంఎల్ పిల్ రెడ్‌ఫ్లాగ్‌నాయకులు తూర్పాటి సారయ్య, పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన కార్మికసంఘం నాయకుడు గాయాల బాబు లిబరేషన్‌పార్టీలో చేరారు. వారికి పార్టీ నాయకులు కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, జీడి సోమయ్య, పొలాస సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు పాల్గొన్నారు.

## స్నేహితుల ఆపన్న హస్తం

*తరిగొప్పుల, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :*



తరిగొప్పుల మండలకేంద్రానికిచెందిన చింతల కృష్ణ (సోలిపురం గ్రామకార్యదర్శి) ఇటీవలే పాముకాటుకు గురై మరణించగా విషయాన్ని తెలుసుకున్న తన బాల్య స్నేహితులు మృతుడి కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా కృష్ణ పిల్లల చదువుకు గాను భవిష్యత్‌లో వారికి అండగా ఉంటామని పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన చిన్ననాటి స్నేహితులు భరోసా ఇస్తూ అతడి కుమార్తె పేరుమీద సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా పోస్టాఫీసులో రూ.52వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ ఖాతాబుక్కును కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## అర్హులైన ప్రతీ టీచర్ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :*
అర్హులైన ప్రతీ టీచర్‌ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. సోమవారం వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి టీచర్ల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన టీచర్లు అందరూ ఫార్మ్-19 ద్వారా కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాల్లో సంబంధిత అధికారులను సంప్రదించి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కోరారు.

## నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు

*జనగామ టౌన్, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :*
రాష్ట్రంలోని పేద ఎస్సీకుటుంబాల ఆర్థికాభివృద్ధికోసం తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సేవ సహకార అభివృద్ధి కార్పోరేషన్ (టీజీఎస్‌సీసీడీసీ) లిమిటెడ్, హైదరాబాద్ వరు నిరుద్యోగ యువత నైపుణ్యాభివద్ధి శిక్షణ కార్యక్రమాలు అందిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల కార్యనిర్వహణాధికారి ఎస్.మాధవిలత సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత 18నుంచి 35సం.లోపు వారి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు హైదరాబాద్‌లోని హాకీం పేట, జోనల్‌స్టాఫ్ ట్రైనింగ్‌సెంటర్ ద్వారా (ఎల్ఎంవి) లైట్ మోటారు వెహికిల్ అండ్ (హెచ్ఎంవి) హెవీ మోటారు వెహికిల్ లలో నైపుణ్యాభి వృద్ధి శిక్షణ ఇవ్వడం జరుగుతు ందన్నారు. శిక్షణ కార్యక్రమములో 38రోజులలో విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు ఉచితంగా లెర్నింగ్‌తోపాటు శాశ్వత లైసెన్స్‌ను అందించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులకు అవసరమైన చోట లాడ్జింగ్, బోర్డింగ్, బస్సుపాస్ సౌకర్యం కూడా అందిస్తున్నందున నైపుణ్య శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. దరఖాస్తు దారులు దరఖాస్తుకు ఆధార్‌కార్డు, కులము, నివాసము, నూతనంగా జారీచేయబడిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఎస్ఎస్‌సి మెమో, టీసీ లను జతచేయాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని కార్యక్రమానికి వినియోగించుకోవాలని, అక్టోబరు 10వ తేదీ లోపు సమీకృత జిల్లా కార్యాలయ సముదా యంలోని రూం.నెం.25లో దరఖాస్తులు అందించాలన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేద్దాం

**-షేక్ జావిద్**

*నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారుల సదస్సును విజయవంతం చేద్దాం అని షేక్ జావిద్ అన్నారు. ఆదివారం ఉదయం 10గంటలకు నర్సంపేట పట్టణంలో మాదన్నపేట రోడ్డు పోలీస్ స్టేషన్ ఎదురుగా సిటిజన్ ఫంక్షన్ హాల్ యందు తెలంగాణ ఉద్యమకారుల సదస్సు జరుగుతుంది. కావున నర్సంపేట గడ్డపై తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ప్రముఖ న్యాయవాది అంబటి శ్రీనివాస్ నాయకత్వంలో 736రోజులు అంబేద్కరన సెంటర్లో దీక్ష చేయడం జరిగిందన్నారు. ఈ దీక్షలు కుల సంఘాల ప్రజాసంఘాలు అన్ని వర్గాల ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలు ఆర్టీసీ సంఘాలు వ్యాపార సంఘాలు ఉద్యోగ



సంఘాలు డాక్టర్ల సంఘాలు న్యాయవాదుల సంఘాలు, విశ్రాంతి ఉద్యోగుల సంఘాలు ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్ కాలేజీలు విద్యార్థులు విద్యార్థి సంఘాలు నిరుద్యోగుల అన్ని సంస్థల యాజమన్యాలు తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములై రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర సాధనకై వినుత కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా ఉద్యమ స్ఫూర్తి వార్తగా మారింది. 1200విద్యార్థులు ఆత్మబలిదానాలపై స్పందించిన ఆనాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేకరాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ఉద్యమ రథసారధి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. కావున పై సంఘాలన్నీ తెలంగాణ ఉద్యమ సదస్సుకు హాజరై విజయవంతం చేయవలసిందిగా విన్నపం చేస్తున్న తెలంగాణ జన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ మండలాల ఉద్యమకారులు మహిళా ఉద్యమకారులు పాల్గొన్నారు.

## గురిజాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా సిరపురం నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

*నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో నర్సంపేట మండల గురిజాల గ్రామ పంచాయతీకి చెందిన సిరపురం నర్సయ్యని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బొబ్బల రమణరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, మండల ఉపాధ్యక్షులు గజ్జి రాము, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపెల్లి సంబాశివుడు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర శోభన్ బాబు, మండల మహిళా అధ్యక్షురాలు సంబాలక్ష్మి, జిల్లా మహిళా కార్యదర్శి బండారి మంజుల, రాములు నాయక్ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్రు రాథోడ్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు యాకుబ్, గురిజాల గ్రామ ఉపాధ్యక్షులు వనప్ప , గోడిశాల శ్రీను, గ్రామ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సీనియర్ సిటిజన్లకు సన్మానం

*నర్సంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన సూపర్ సీనియర్లకు అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్స వాలను పురస్కరించ చుకొని సోమవారం పట్టణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ నల్ల మనోహర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు గోక చంద్రయ్య, నాడెం సారయ్య, కీసరి నారాయణరెడ్డి, మాదాసి కట్టయ్య, బోయినపల్లి అండాలమ్మ, అమీనాబీలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోడెం ఈశ్వరమూర్తి, గండి లింగయ్యగౌడ్, కే. భద్రయ్య, ఎం. ఐలుమల్లు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం

*ఖానాపురం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

ఆరు సంవత్సరాల అమ్మాయిపై 65 సంవత్సరాల ముసలోడు అత్యాచారానికి పాల్పడిన సంఘటన మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన మునిగల రాములు అనే వ్యక్తి ఆదివారం కావడంతో అభం శుభం లేని పాప ఇంటిబయట ఆడుకుంటుండగా బిస్కెట్ ప్యాకెట్ కొనిస్తా అని చెప్పి పొదల చాటుకు తీసుకెళ్లగా అమ్మాయి ఎక్కడ ఉందో అని వారి అమ్మమ్మ వెతుకుతుండగా పొదల చాటున గమనించి అరవడంతో స్థానికులు ఆ వ్యక్తిని కొట్టి పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

*నెక్కొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



నెక్కొండ మండల పిట్టకాయల బోడు గ్రామపంచాయతీ పరిధిలోని భగవాన్ తండలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి నాలుగు లక్షల రూపాయల సీసీ రోడ్డు మంజూరైనది. ఇట్టి పనిని సోమవారం పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కేవి సుబ్బారెడ్డి, మార్కెట డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, దూదిమెట్ల కొమురయ్య, మాజీ ఎంపీటీసీ రవి, సాయిపల్లి మాజీ ఎంపీటీసీ వినయ్ కుమారి, పిట్ట కాయలబోడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర్య, రెడ్లవాడ పార్టీ అధ్యక్షులు రావుల రాజు, దూదిమెట్ల రాజు, ఐలయ్య, చిన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ విగ్రహానికి భూమి పూజ చేసిన పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

*నెక్కొండ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో బతుకమ్మ విగ్రహానికి భూమి పూజ చేసిన బతుకమ్మ విగ్రహదాత పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ జెడ్పీటీసి బక్కి కవిత, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, కేవి సుబ్బారెడ్డి, మార్కెట డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, మామిళ్ల మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల నియోజకవర్గ నాయకులు బక్కి సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నూతన ఎంఇవోను సన్మానించిన ఉపాధ్యాయులు

*నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లబెల్లిలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న అంబి వసంత నల్లబెల్లి మండల విద్యాధికారినిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లబెల్లి మండల శాఖ ఆమెకు శాలువా, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో పేద విద్యార్థులకు గుణాత్మక విద్య అందేలా చూడాలని నిష్పక్షపాత పాలన అందించాలని మండలంలోని ప్రతి పాఠశాలను సందర్శించి మౌళిక వసతులు, వనరులు కల్పించడంలో ముందజలో ఉండాలని, బృందం సభ్యులు విద్యాధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు మద్ది అన్నాదేవి, జిల్లా కోశాధికారి రావూఫ్, మండల బాధ్యులు రాజిరెడ్డి, కుమారస్వామి, శంకరయ్య, సంతోష్‌కుమార్, బుచ్చన్న, వసీం సుల్తానా, శోభారాణి పాల్గొన్నారు.

## టీఎస్‌యూటీఎఫ్ నల్లబెల్లి మండల కమిటీ ఎన్నిక

*నల్లబెల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



టీఎస్‌యూటీఎఫ్ నల్లబెల్లి మండల శాఖ నూతన కమిటిని సోమవారం భోజన విరామ సమయంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కత్తి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రాజిరెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా కనుకుల భారతి, ఉపాధ్యక్షునిగా కొడెపాక శంకరయ్య, కోశాధికారిగా శంకరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు నిర్వహణ అధికారిగా రాష్ట్ర కమిటీ బాధ్యులు జిల్లా ఉపాధ్యక్షులు మద్ది అన్నాదేవి వ్యవహించారు.

## కార్యకర్త మృతి పట్ల విచారం

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని పాత ముగ్గుంపురం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త కందుల సాంబయ్య మృతి పట్ల ఆ పార్టీ నాయకులు విచారణ వ్యక్తం చేశారు. సాంబయ్య ఆదివారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, మాజీ ఉప సర్పంచ్‌లు బండారి సత్యం, ననుమాస కరుణాకర్, నాయకులు పోలపెల్లి భిక్షపతి, అలువాల శ్రీనివాస్, శంకెశ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్30, ప్రభాతవార్త

ప్రజల పిర్యాదులను చిత్తశుద్ధితో పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిర్యాదులను పరిశీలించిన అనంతరం



సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు

తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయటం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన పిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా మాట్లాడి పిర్యాదులను స్వీకరించి సంబంధిత పిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ అన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

భూపాలపల్లి, సెప్టెంబర్30, ప్రభాతవార్త



సింగరేణిలో ఉన్న 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని స్టేట్ లేబర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన అనంతరం వినతి పత్రం అందజేశారు. అనంతరం సింగరేణి సీఎండీ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ భాస్కర్‌కు వినతి పత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కనీస వేతనాలను అమలు చేయాలని, ఇందు కోసం జీవోను విడుదల చేయాలన్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల బోనస్ రూ. 5వేలను ఎటువంటి షరతులు లేకుండా అందరికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు మహేందర్, రవివర్మ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి



భూపాలపల్లి, సెప్టెంబర్30, ప్రభాతవార్త

కుక్కల వృద్ధి నియంత్రణకు శస్త్ర చికిత్స కేంద్రం తక్షణ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో కుక్కల వృద్ధి నియంత్రణకు శస్త్ర చికిత్స కేంద్రం ఏర్పాటుపై మున్సిపల్, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వీధి కుక్కల సంఖ్య పెరుగుతుండటంతో పాటు వాటి ద్వారా ఎదురవుతున్న సమస్యలు, ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారని అన్నారు. ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి, మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు పుట్టినరోజు వేడుకలు

**-బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ.. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల కుమార్ నిండు నూరేళ్ళ జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మండల పార్టీ పక్షాన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ మండల పార్టీ అధ్యక్షులు పట్టల మహేందర్‌తో పాటు సూపైడ్ బ్యాంక్ అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రసబస సాగిన గోపాల్పూర్ రైతు సేవ పరసర్పర సహకార సంఘం

**-ఆబ్జెక్షన్ చేసిన సంఘ సభ్యులు, వాయిదా పడ్డ సంఘం**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో ది గోపాల్పూర్ రైతు సేవ పరస్పర సహకార సంఘం, సాగు మిత్ర రైతు ఉత్పత్తిదారుల సంస్థ 4, 9 వార్షికోత్సవాలకు అధ్యక్షుడు చిదురాల రాజమౌళి, గద్దం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ వేణుగోపాల్ ఉద్యానవన శాఖ సైంటిస్ట్ కెవికె, ది గోపాల్పూర్ రైతు సేవ పరస్పర సహకార సంఘం అధ్యక్షుడు గద్దం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఊట్కూరి సమ్మయ్య, సిద్దూరి నర్సింగరావు, డైరెక్టర్స్ గుజ్జ శ్యాంసుందర్‌రావు, ఊట్కూరి రాములు, పేరాల కిషన్ రావు, ఊట్కూరి ప్రభాకర్, కోడాటి రాజేశ్వరరావు, ఊటుకూరి కార్తీక్, కర్రె సుధాకర్, మాము నూరి నాగమ్మ, కర్రె సునీత, తంగేళ్ల ఐలయ్య, మామునూరి రమేష్, కంచర్ల కృష్ణకర్, సంఘ సభ్యులు, రైతులు, గ్రామ సభ్యులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన పాలకవర్గం సభ్యుల విషయాలపై ఊట్కూరి నవీన్ కుమార్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి విశాలపై మాట్లాడుతున్న క్రమంలో సభ్యులు సమస్యలపై లేవనెత్తగా సభ్యులు నివృత్తపోయారు. గోపాల్పూర్ రైతు సేవ పరస్పర సాంగర సంఘం సాగు మిత్ర రైతు ఉత్పద్యాల సంస్థ లావాదేవీలపై లేవనతగా ఈ యొక్క సమావేశాన్ని రద్దుచేసి నాలుగు, ఐదు రోజులలో ఏర్పాటు చేస్తామని అధ్యక్షులు గద్దం లక్ష్మీనారాయణ తెలియజేశారు. అదేవిధంగా కొన్ని లావాదేవీల ప్రకారం కరెక్ట్ సరైన పద్ధతిలో లేవని సంఘ సభ్యులు తెలపడంతో వాయిదా వేస్తున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు.




జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ఉద్యోగ విరమణ కార్మిక కుటుంబానికి సన్మానం

భూపాలపల్లి, సెప్టెంబర్30, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో ఉద్యోగ విరమణ చేసిన కార్మిక కుటుంబాన్ని సోమవారం గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఏఐటియుసి ఫిట్ సెక్రటరి దోర్నాల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ మైనింగ్ సర్దార్ మోటం కేశవులు కుటుంబానికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆసిఫ్‌పాషా, తిరుపతిరెడ్డి, ఆంజనేయనాయక్, రాయమల్లు, నాగేంద్రబాబు, రాజేందర్, రమేష్, బెల్లం శ్రీనివాస్, చల్ల తిరుపతిరెడ్డి, అఖిల్, శ్రీకాంత్‌రెడ్డి, ఎండి హాసన్, సిహెచ్ రాంచందర్, నారాయణరెడ్డి, రాజయ్య, రఘు, రాజేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్30, ప్రభాతవార్త



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని భూపాలపల్లి ఎస్ఐ సుధాకర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిలాల అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్, అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని కళాశాల, పాఠశాలలో వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఐ సుధాకర్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మహనీయుల చరిత్రలను విద్యార్థులు చదవాలని, మంచి సమాజం కోసం పాటుపడాలని విద్యార్థులను కోరారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియా కన్నా చదువుల్లో పోటీ పడి ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్ పాత్ర గొప్పదని ఆయన ఆశయ సాధన కోసం విద్యార్థులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్, నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్లజోసఫ్, వేముల శ్రీకాంత్, పోతుల పవన్, ఒద్దుల సాకేత్‌రెడ్డి, కొమ్మెర రమేష్‌చారి, రాజుల శివ, గోలి లావణ్య, గద్దం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఉద్యోగులకు సన్మానం

భూపాలపల్లి, సెప్టెంబర్30, ప్రభాతవార్త



పోలీస్ విభాగంలో గత కొంత కాలంగా సేవలను అందించి ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్ఎస్ఐ ఇనుగాల పాపిరెడ్డి, ఏఆర్ఎస్ఐ ఎండి జలాలుద్దీన్, పోరెడ్డి రాజిరెడ్డి, ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ రాయబారపు శ్రీనివాసులు సోమవారం పదవి విరమణ చేయగా ఎస్పీ శాలువా కప్పి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి బోనాల కిషన్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, రత్నం కిరణ్, జిల్లా అధికారుల సంఘం నేతలు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు వైద్యుల సలహ సూచనలు పాటించాలి

గార్ల, సెప్టెంబర్30 ప్రభాతవార్త:



గర్భిణీ స్త్రీలు కడుపులో పెరుగుతున్న బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం కోసం నిత్యం తీసుకోవాల్సి ఆహారం, పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలు వైద్యుల సలహా, సూచనలమేరకు పాటించాలని సిడిపిఓ లక్ష్మీ గర్భిణీలకు సూచించారు. పోషక వారోత్సవాలలో భాగంగా సోమవారం మండల పరిధి రాంపురం పంచాయితీలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషకవారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆమే ముఖ్యఅతిధిగా పాల్గొని అంగన్‌వాడి టీచర్లు, అంగన్‌వాడిలతో కలిసి గర్భిణీలకు సామూహికంగా సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. పసుపుకుంకుమలు, పండ్లు, స్వీట్లు, అందించారు. ఈసందర్భంగా సిడిపిఓ లక్ష్మీ మాట్లాడుతు కడుపులో పెరిగే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఎదుగుదలకు పౌష్టిక ఆహారం తప్పక తీసుకోవాలని, ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకవిలువలున్న ఆహారాన్ని పాలు, గుడ్లు,లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ సంపూర్ణ, అంగన్‌వాడి టీచర్లు తాళ్ళూరిపద్మ, గందసిరి సుజాత, సరిత, శ్రీలక్ష్మీ, కనకధార, సరస్వతి, లక్ష్మీ, బాలింత తల్లులు, గర్భిణీ స్త్రీలు, తదితరులున్నారు.

# భవన నిర్మాణ కార్మికున్ని ఆదుకోవాలి

మరిపెడ, సెప్టెంబర్30, ప్రభాతవార్త:



మండలంలోని బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు షేక్ అమిన్‌సాబ్ అనారోగ్య కారణాలతో అనుకోకుండా ఆపరేషన్ చేయించుకోగా అతను పనిచేసే పరిస్థితి లేదని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని బిసిడబ్ల్యూఎఫ్(సిఐటియు) జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బుర్హాన్‌పురం గ్రామంలో అమిన్‌సాబ్‌ను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయన వారు మాట్లాడుతూ గత 30సంవత్సరాలుగా కార్మికునిగా సేవలందించారని ఇటీవల అనారోగ్యబారిన పడడంతో ఆపరేషన్ చేయించుకున్నారని ఆపరేషన్ ఖర్చు సుమారు 5లక్షలు ఖర్చు అయినప్పటికీ ఆరోగ్యశ్రీ కార్డు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిన్న లచ్చయ్య, నాయకులు సైదులు, ముత్తయ్య, మగ్బుల్, బిక్షం, ఎల్లయ్య, కిరణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సిలో జిల్లా మొదటిస్థానం సాధించిన నరేష్

బయ్యారం, సెప్టెంబర్30, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సి ఫలితాల్లో మండలంలోని కస్తూరి నగరం పంచాయతీ పరిధికి చెందిన మాలోతు నరేష్ స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటి విభాగాల్లో మహబూబాబాద్ జిల్లా మొదటి ర్యాంకు సాధించి ఉద్యోగ అవకాశం పొందాడు. 1 నుండి 7వరకు కస్తూరి నగరంలో, 8నుండి 10వరకు ఇల్లందులోని బొజ్జాయిగూడెం, ఇంటర్ విజయవాడ శ్రీచైతన్య కళాశాల, డి.ఈడి సిటిఈ భద్రాచలంలో, డిగ్రి నిజాం కాలేజిలో, బి.ఈడి డిఆర్ఎస్ కాలేజిలో విద్యను అభ్యసించినట్లు తెలిపారు. దీంతో పలువురు నరేష్‌ను అభినందిస్తున్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

గార్ల, సెప్టెంబర్30 ప్రభాతవార్త:



ఇటీవల ప్రమాదవశాత్తు పిడుగపాటుకు గురై, విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందిన యువకుల కుటుంబాలకు సొసైటి ఛైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ యూత్ ఆద్వర్యంలో ఆయా కుటుంబాలకు ఆర్థిక సహయం అందజేశారు. మండల పరిధి పాతపోచారం గ్రామంలో పిడుగుపాటుకు గురై మృతిచెందిన యువకుడు అల్లం ప్రవీణ్ కుటుంబాన్ని, విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన పూమ్యతండా గ్రామానికి చెందిన యువకుడు నితిన్ కుటుంబాలను సోమవారం యూత్ ఆద్వర్యంలో సందర్శించారు. ఈసందర్భంగా పాతపోచారం గ్రామంలోని ప్రవీన్ స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి 5000రూపాయలు నగదు అందజేసి తమప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి కుటుంబాన్ని ఓదార్చారు. పూమ్యతండా గ్రామంలో యువకుడు నితిని స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి కుటుంబానికి 3000రూపాయల నగదును ఒదజేసి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి అధైర్యపడోద్దని మనోధైర్యాన్ని అందించారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, యూత్‌కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ యాకూబ్‌పాష, ఇల్లందు నియోజకవర్గ యూత్ నాయకులు భూక్య బాబులాల్, మండల నాయకులు అందనాల రాజీవ్‌నాయుడు, యూత్ కాంగ్రెస్ ప్రసిడెంట్ గుగులోత్ శ్రీనివాస్, యూత్‌మండల నాయకులు పారాశ్రీశైలం, పసుపులేటి వెంకటేష్, కోటేష్, బోడశ్రీకాంత్, బయ్యాసురేష్, వెంకటేష్, గార్లఫ్రెండ్స్ గ్రూప్‌సభ్యులు షబీర్‌ఖాన్, అఫ్జల్‌బేగ్, రహీం, బాబామార్బ్బాల్స్, విజయ్, నరేష్, పోచారం, పూమ్యతండా గ్రామపెద్దలు, తదితరులున్నారు.

# గార్లపట్టణ రెండుశాఖల కార్యదర్శులుగా రామకృష్ణ, రమా

గార్ల, సెప్టెంబర్30 ప్రభాతవార్త:




గార్లపట్టణ సిపిఎం పార్టి 2వశాఖ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన అలవాల రామకృష్ణ, మహిళా కార్యదర్శిగా తాళ్ళపల్లి రమా,లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పార్టి మండలశాఖ తెలిపింది. ఆదివారం మండల కేంద్రంలోని కాగితం వెంకటినగర్, అక్కిసైదులు ప్రాంగణంలో కందునూరి ఈశ్వరలింగం, చింతామౌనిక,ల అధ్యక్షతన జరిగిన పురుషులు, మహిళాశాఖ మహసభలో జిల్లాకార్యదర్శి సాదుల శ్రీనివాస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పార్టి సీనియర్ నాయకురాలు కందునూరి అనంతలక్ష్మీ, గుండా వెంకటరెడ్డి,లు పార్టిజెండాలను వేర్వేరుగా ఆవిష్కరించగా పార్టి జాతీయ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, సీతారాంఏచూరి, బుద్దాదేవ్ భట్టాచార్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం రెండుశాఖల కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యదర్శులు మాట్లాడుతు గార్ల పట్టణంలో పార్టి మరింత బలోపేతానికి కృషి చేయడమే కాక పార్టి నిబంధనలకు అనుగుణంగా రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టి సత్తా చూపేందుకు మావంతు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లానాయకులు భూక్య హరినాయక్, కందునూరి కవిత, మండల నాయకులు అలవాల సత్యవతి, వి.పెద్దవెంకటేశ్వర్లు, చింత ఎల్లయ్య, కుంటా రామకృష్ణ, బొబ్బ ఉపేందర్‌రెడ్డి, తదితరులున్నారు.

**సిపిఎం సీతంపేట కార్యదర్శిగా కైబాబు:** సీతంపేట గ్రామంలో ఆదివారం జరిగిన శాఖమహసభలో సిపిఎం సీతంపేట గ్రామకార్యదర్శిగా ధరావత్ కైబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవ ఎంపిక పట్ల జిల్లా, మండల నాయకత్వానికి ఎంపికైన కైబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యతండాలో సివిల్స్ రైట్స్ డే

దుగ్గొండి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని రాజ్యతండా గ్రామంలో సోమవారం సివిల్స్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి తహసీల్దార్ ఉమారాణి ఏపీవో శ్రీనివాస్ మాట్లాడుతూ హక్కుల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, టీపి భద్రునాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ బాలునాయక్ పాల్గొన్నారు



# మహబూబాబాద్ వార్త



## మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# సత్యశోధన సమాజ్ స్ఫూర్తితో కుల నిర్మూలనకై ఉద్యమిద్దాం

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:



సత్యశోధన సమాజ్ స్ఫూర్తితో కులనిర్మూలనకై ఉద్యమిద్దామని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మధార్ పిలుపునిచ్చారు. సోమవారం సత్య శోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలోని మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశంలో లేని కులవ్యవస్థ కేవలం భారతదేశంలోనే ఉందన్నారు. ఒక పక్క దేశం శాస్త్రసాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్నటికీ మతం పేరుతో మనిషిని మనిషే చంపుకునే దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలక బూర్జువా పార్టీలు కుల,మతాల మధ్య చిచ్చుపెట్టి తమ రాజకీయ ప్రయోజనాలు పొందుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె బాబన్న, షర్ఫుద్దిన్, ఉపేందర్, భాస్కర్‌రెడ్డి, దేవేందర్, వెంకన్న, లింగన్న, యాకయ్య, రాజు, పాపక్క, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిసిఎస్ సర్వేలో అనేక ఇబ్బందులున్నాయి

## -కలెక్టర్‌ను కలసిన టిఎన్‌జీవోస్ అధ్యక్షుడు శ్రీనివాస్

మహబూబాబాద్, సెప్టెంబర్30, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన డిజిటల్ క్రాప్ సర్వేలో అనేక ఇబ్బందులున్నాయని సర్వే చేయలేమని జిల్లా ఎఈవోలు తెలిపారు. సోమవారం జిల్లా టిఎన్‌జీవోస్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం డిసిఎస్ సర్వేలో ఉన్న ఇబ్బందులను కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు. అన్ని మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రిని కలసిన నెహ్రూనాయక్

కురవి, సెప్టెంబర్30, ప్రభాతవార్త:

రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పితృవియోగానికి గురికాగా సోమవారం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోతు నెహ్రూనాయక్ హైద్రాబాద్‌లోని కోండాపూర్‌లో మంత్రి తండ్రి పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రిని పరామర్శించారు. ఆయన వెంట ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య తదితరులు ఉన్నారు.



## ముందస్తు బతుకమ్మ సంబరాలు

*చిన్నగూడూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త*



బతుకమ్మ ఉత్సవంలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని స్థానిక సమర్ధ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పర్వదినం సందర్భంగా చిన్నారులు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మను తయారుచేసి పాఠశాల ప్రాంగాణంలో చిన్నారులు ఆట పాటల నడుమ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాద్యాయ బృందం, చిన్నారులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేధిక సభ్యత్వ నమోదు

*చిన్నగూడూరు, సెప్టెంబర్30, ప్రభాతవార్త:*



మండలకేంద్రంలో జనవిజ్ఞాన వేధిక సభ్యత్వ నమోదును మండల తహశీల్దారు మహబూబ్‌అలీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ఎస్సై ఝూన్సీ, ఎంఈవో రవికుమార్, జెడ్పిహెచ్‌ఎస్ చిన్నగూడూరు ఉపాద్యాయ బృందం తదితరులకు సభ్యత్వాన్ని అందించినట్లు మండల అధ్యక్షుడు జక్కి నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్, జిల్లా కమిటీ సభ్యులు జంపాల చక్రధర్, మండల బాధ్యులు వెంకట్రాం నర్సయ్య పాల్గొన్నారు.

## కెనాల్ కాల్వకు గండి,వృధాగ పోతున్న నీరు

*ఇనుగుర్తి, సెప్టెంబర 30, ప్రభాతవార్త*



మండలంలోని మిర్యాతండా పరిధిలోని ఎర్రకుంట తండవద్ద గత నెలలో కురిసిన వర్షాలకు ఎన్‌అర్..1ఎస్సారెస్పీ కాలువకు గండిపడటంతో వృదగా నీరుపోతున్నా పట్టించుకునే వారెవరకు లేరని గతంలో ఇక్డే తెగిన క్రమంలో తాత్కాలిక మరమత్తులు చేసి చేతులు దులుపుకున్నారని తండా ప్రజలు అరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు పట్టించుకుని శాశ్వతంగా ఉండే విదంగా గండినిపూడ్చి కెనాల్‌కు శాశ్వత మరమత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

## డిఎస్సీ ఫలితాల్లో మండలవాసికి 3వ ర్యాంకు

*తొర్రూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



డీఎస్సీ ఫలితాల్లో మండల వాసి సత్తా చాటింది. మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన దొంతోజు గీత డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టింట్ తెలుగు విభాగంలో జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించింది.దాంతోపాటు భాషా పండితుల విభాగంలో జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించింది.గతంలో కస్తూర్బా ఉపాధ్యాయ నియామకల్లోనూ జిల్లా మొదటి ర్యాంకు సాధించింది.ప్రసుత ం గీత మహబూబాబాద్ లోని బాలికల బీసీ గురుకులంలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది.ఆమెకు సూర్యాపేట జిల్లా శాలిగౌరావం మండలం చిత్తలూరి గ్రామానికి చెందిన వీరాచారితో వివాహం జరిగింది.డీఎస్సీలో ఉత్తమ ర్యాంకు రావడంలో ఆమె నాలుగు ఉద్యోగాలు సాధించినట్లయింది. డీఎస్సీలో జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు రావడం ఎంతో ఆనందాన్నిస్తుందని, ఉపాధ్యాయురాలిగా పనిచేయాలని తన కల నెరవేరిందని, తన కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని గీత తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

*తొర్రూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సంచు సంతోష్ అన్నారు.మండలంలోని వెలికట్ట శివారు బొజ్య తండా గ్రామానికి చెందిన మాలోత్ సుకన్య సోమవారం తెల్వాఆరుజామున అనారోగ్యంతో మృతి చెందారు.మాలోత్ సుకన్య సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాకుర్తి నియజకవర్గ ఇన్చార్జ్ అనుమాడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు కా ంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు బాధిత కటుంబాలకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా నాయకు రాలు మాలోత్ సునీత రాజేందర్,గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలోత్ శంకర్,నాయకులు కనుకుంట్ల కుమార్,మాలోత్ బాబురావు, మాలోత్ శ్రీను,మాలోత్ జగన్,మాలోత్ గణేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మన్నకుంట శిఖం భూమి సర్వే అడ్డగింత..

**-పురుగు మందు డబ్బాలతో మహిళల నిరసన..!**

**-శిఖం భూమిని పరిశీలించిన సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్**



*కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని తిమ్మన్న కుంట శిఖం భూమిని రెవెన్యూ, ల్యాండ్ సర్వే అధికారులు సర్వే నిర్వహించడంతో చుట్టు పక్కల రైతులు అడ్డుకున్నారు. గతంలో తిమ్మన్న కుంట శిఖం భూమిని మినీ స్టేడియం నిర్మాణానికి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి రూ.30లక్షల గ్రాంటు మంజూరు చేసిన విధితమే. మిని స్టేడియం నిర్మాణం భూమి 5.20ఎకరాలు ఉండగా అన్యక్రాంతానికి గురైందని కాటారం మండలకేంద్రానికి చెందిన జక్కు శ్రావణ్ జిల్లా కలెక్టర్‌కు గత ప్రజావాణీలో ఫిర్యాదు చేశారు. దీంతో పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ తిమ్మన్న కుంట భూమిని సర్వే చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో రెవెన్యూ, సర్వే అధికారులు సర్వే చేపట్టగా ఇట్టి శిఖం భూమిని ఆనుకొని భూమి కలిగి ఉన్న రైతులు, మహిళలు సర్వేను అడ్డుకున్నారు. మాభూమిలో సర్వే చేపిస్తే ఊరుకునేది లేదని మహిళలు పురుగు మందు డబ్బాలతో నిరసన తెలుపుతూ మాహద్దులు దాటి ఎలా సర్వే చేస్తారని వాగ్వాదానికి దిగారు. దీంతో అధికారులు అటువైపు సర్వేను నిలిపి వేసి మరోవైపునా సర్వే నిర్వహించారు. ఈవిషయమై సమాచారం తెలుసుకున్న కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సర్వే వద్దకు చేరుకొని పరిశీలించి పోలీస్ ప్రొటెక్షన్‌తో పూర్తి సర్వే చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి సర్వేలో ఇరిగేషన్ డిఈఈ సతీష్, ఏఈఈ రాజేష్, రెవెన్యూ గిర్ధావర్ వెంకన్న, సర్వేయర్ నితిన్, విఆర్‌ఏ రాజశేఖర్ తదితరులు ఉన్నారు.



## తొర్రూరు వార్త

## తెలంగాణ ప్రభుత్వ గ్రాంట్ పొందిన

**ఓయూ పూర్వవిద్యార్థులు**

*నెల్లికుదురు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



రైతులు పండిస్తున్న మిర్చి,మామిడి వంటి అనేక పంటలకు తీవ్ర సమస్యగా మారి పంటను నాశనం చేస్తున్న నల్లతామర తెగులు పురుగు నివారణమందును కనుకొనగా టీస్పార్కుకు తెలంగాణ ప్రభుత్వం నుండి గ్రాంట్ మంజూరైటనట్లు ఓయూ పూర్వ విద్యార్థులు నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరికి చెందిన డా.గాజుల ప్రభాకర్(పిఎచ్‌డి ప్లాంట్ సైన్సెస్),డోర్నకల్‌కు చెందిన డా.పాపతోటి నరేంద్ర కుమార్ (పిఎచ్‌డి మైక్రోబయాలనీ) తెలిపారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ...మేము తయారుచేసిన నల్ల పురుగు నివారించగల ఆర్గానిక్ బయోపెస్టిసైడ్ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం స్కేలప్ ప్రాజెక్టు కింద టీస్పార్కు గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ గ్రాంట్ లబించింది.అనేక ప్రాజెక్టు ప్రపోసల్స్‌లో మా ఇరువురికి సంబందించిన ప్రాజెక్టు ఎంపిక కావడం పట్ల ప్రోత్సహాకం లబించినట్లైయిందన్నారు.

## కార్యకర్త మృతి ఎమ్మెల్యే పరామర్శ

*ఇనుగుర్తి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు సతీమణి రామతార అనారోగ్య కారణాలతో సోమవారం మృతిచెందగా పలు విషయాలు తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డా.మురళి నాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించి,వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని భరోసా కల్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ ఛైర్మెన్ గంటా సంజీవరెడ్డి,ఎర్టీ జిల్లా ఉపాద్యక్షులు అంబడి మహేందర్ రెడ్డి,గంజి రాజేందర్‌రెడ్డి,భైరు అశోక్,కొట్టం మహేందర్‌రెడ్డి,తమ్మడపల్లి కుమార్,కదిర జగన్,మిట్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన మండల విద్యాధికారి

*పెద్దవంగర, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

పెద్దవంగర మండలం బొమ్మకల్ ఎంపిపిఎస్ పాఠశాలను సోమవారం మండల విద్యాధికారి బుదారపు శ్రీనివాస్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ మధ్యాహ్నా భోజన పథకం తరగతి వారిగా విద్యార్థుల యొక్క ప్రగతిని స్వయంగా పరిశీలించినారు.విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తగు సూచనలు సలహాలు చేసినారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి సహ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి వేణుమాధవ్ ప్రణతి సి ఆర్ పి రంగయ్య గారు తదితరులు పాల్గొన్నారు. అలాగే రెడ్డికుంట తండా పాఠశాలను కూడా సందర్శించి నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ పాల్గొన్నారు.



# గూడూరు సిహెచ్‌సి అభివృద్ధికి కృషి చేస్తాం

### డిజిటల్ ఎక్స్‌రే ప్లాంటు ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంత గ్రామాలకు పెద్ద దిక్కుగా ఉన్న గూడూరు సిహెచ్‌సిని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరు సిహెచ్‌సిలో దాతల సహకారంతో కొత్తగా ఏర్పాటు చేసిన డిజిటల్ ఎక్స్ రే యంత్రాలను సోమవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గూడూరు పిహెచ్‌సిని సిహెచ్‌సిగా అభివృద్ధి చేశారన్నారు. ఏజెన్సీ ప్రాంత వాసులకు ఈ ఆసుపత్రి ద్వారా విస్తృత వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి బెడ్స్ సంఖ్యను, డాక్టర్ల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతినిత్యం వైద్యులు ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైద్య పరంగా అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా చూస్తామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఒరిస్సా క్యాడర్ ఐఎఎస్ అధికారిణి సత్యారెడ్డి



చొరవతో దక్కన్ కెమికల్స్ వారు డిజిటల్ ఎక్స్‌రే ప్లాంటును ఆసుపత్రికి సమకూర్చారని, ఏజెన్సీ ప్రాంతాల గిరిజన బిడ్డల పక్షాన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ వెంకట్రాములు, ఆసుపత్రి వర్గాలతోపాటు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, బొల్లికొండ మధు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాల స్థలం కబ్జా

### ఎంసిపిఐయు ఆరోపణ

*కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని విలేజి కేసముద్రంలో పశువైద్యశాల భవన నిర్మాణం కొరకు కేటాయించిన భూమి కబ్జాకు గురైందని ఎంసిపిఐయు మండల కన్వీనర్ మర్రిపెల్లి మొగిలి ఆరోపించారు. ఈ వ్యవహారంపై రికార్డు పూర్వక ఆధారాలతో సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పశువైద్యశాల కొరకు 50 సంవత్సరాల క్రితం 305 సర్వేనంబర్‌లో గల 29 గుంటల భూమిని గ్రామానికి చెందిన ఈరసాని రాంమోహన్‌రెడ్డి దానంగా ఇచ్చారని, ఈ స్థలం కేసముద్రం–వరంగల్ ప్రధాన రహదారిపై ఉండడంతో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రోడ్డువైపు 6 గుంటల స్థలాన్ని వదిలి 23 గుంటల్లో పశువైద్యశాలను నిర్మించినట్లు తెలిపారు. కాగా ఆ తర్వాత 2014లో స్థల దాత రాంమోహన్‌రెడ్డి పేరిట రోడ్డుకోసం వదిలిన ఖాళీ స్థలంలో 4 గుంటలను 305/1 సర్వే నంబర్‌తో మళ్లీ రెవెన్యూ రికార్డులలో నమోదు చేసారని, సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన సమాచారంతో ఈ విషయం వెలుగుచూసిందన్నారు. ఇందులోని మరో 3 గుంటలను 305/2 సర్వేనంబర్‌తో ఆబాది కింద నమోదు చేసారని ఆరోపించారు. దీంతో పశువైద్యశాలకు కేటాయించిన స్థలంలో నుండి 7 గుంటలకు రికార్డులు మార్చి ఆ స్థలాన్ని ఇళ్ల ప్లాట్లుగా చేసి అమ్ముకున్నారని అన్నారు. రికార్డులలో వ్యవసాయభూమిగా ఉన్న ఈ స్థలాన్ని నాలా చేయకుండానే డోర్‌నంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపించి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించిన భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకోవాలని మొగిలి విజ్ఞప్తి చేసారు. ఆయన వెంట పార్టీ మండల సహాయ కార్యదర్శి జాటోతు బిచ్చా ఉన్నారు.

## మిత్రుడి కుటుంబానికి సాయం

*కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల గ్రామంలో గణపురపు ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిన్ననాటి మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభాకర్‌తో కలిసి పదవ తరగతి చదివిన అతని మిత్రులు సోమవారం ప్రభాకర్ గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రూ.5వేల నగదు, 50 కేజీల బియ్యం అందజేసారు. కార్యక్రమంలో యాకన్న, చంద్రశేఖర్, ప్రవీణ్, రాజు, అశోక్, చంద్రం, రమేష్, ఐలేష్, మధు, చందర్, రమేష్ పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త ఐక్యతతో పార్టీ కోసం పనిచేయాలి

### - మాజీ ఎంపిపి మెతుకు తిరుపతిరెడ్డి

*శాయంపేట, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ కోసం ప్రతి కార్యకర్త ఐక్యతతో కలిసికట్టుగా పనిచేసి పార్టీ జెండాను ఎగురవేయాలని శాయంపేట మండల ఎంపిపి మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా మండలంలోని వసంతాపూర్, గంగిరేణిగూడెం, సూర్యనాయక్‌తండా గ్రామాల్లో మండల నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, ఆదిరెడ్డి, ఘంటా శ్యామ్‌సుందర్‌రెడ్డి, మారెపల్లి నందం, మేకల శ్రీను, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆరికిల్ల ప్రసాద్, గజ్జల రాజు, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, మారెపల్లి మోహన్, కరుణ్‌బాబు, ఇటుకాల పాపారావు, రవీందర్‌రెడ్డి, లావుడ్య రవీందర్‌లు పాల్గొన్నారు.

## ఫ్యాన్‌కు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**హైదరాబాదులోనే ఈ దుర్ఘటన**

**బ్రతుకుదెరువు క్రితం ఏడాది క్రితం వెళ్లిన వైనం**

**ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య**

**సందీప్ మృతిపై పలు సందేహాలు వ్యక్తం చేస్తున్న వైనం**

*తాడ్వాయి, మేడారం 30, ప్రభాతవార్త:*

క్షణికావేశాన్ని ఆపులేక ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మంతెన సందీప్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. నూరేళ్ల జీవితాన్ని యుక్త వయస్సులోనే బలిచేసుకున్న ఉదంతం. తాడ్వాయి మండలం, బీరెల్లికి చెందిన మంతెన సందీప్ (25). కుటుంబ సభ్యులు స్థానికంగా ఉపాధి పనులు లేక అవస్థలు పడేవారు. బీరెల్లిలో ఉపాధి పనులు లేక చాలా మంది నిరుపేద కుటుంబాలవారు బ్రతుకు దెరువు కోసం పట్టణాలకు వెళ్తుంటారు. ఈ క్రమంలోనే స ధీప్ కుటుంబం కూడా కొద్ది నెలల క్రితం హైదరాబాదుకు వెళ్లినట్లు తెలిసింది. ఏదో ఒక కంపెనీలో పనులు దొరికాయి. ఈ నేపథ్యంలో సందీప్ కుటుంబ సభ్యులు పనులకు వెళ్లిన సమయంలో అద్దెకు ఉన్నటువంటి ఇంట్లోనే ఎవరూ లేక పోవడంతో క్షణికావేశానికి లోనైన సందీప్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భోజన సమయానికి కుటుంబ సభ్యులు పనులు ముగించుకొని ఇంటికి వచ్చారు. డోర్ దగ్గరకువేసి ఉండటంతో అనుమానం వచ్చి డోర్ తెరిచి చూసే సరికి అప్పటికే మృతి చెందిన ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఒక్కసారిగా సందీప్‌ను చూసి బోరున విలపించారు. చేతికందిన కొడుకు శవమై కనిపించాడని కుటుంబాన్ని పోషించి ఆదుకుంటాడనుకున్నాము. కానీ ఈ మాయదారి మృత్యువు తమ కుమారుడిని వెంటాడి ఉరి రూపంలో వచ్చి తీసుకెళ్లిందని రోధిస్తున్నారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.




## అర్పనపల్లిలో సేఫ్టీ మోకు శిక్షణ

*కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*



మండలంలోని అర్పనపల్లి, కల్వల గ్రామాలకు చెందిన గీతకార్మికులకు కాటమయ్య సేఫ్టీ మోకు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతకార్మికులు సేఫ్టీ మోకులను ధరించి తాటి చెట్లు ఎక్కే విధానంపై శిక్షణ ఇచ్చారు. గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి, ఎస్ఐ రాజేశ్వరిల ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యమగాని వెంకన్న, కోఆర్డినేటర్ గౌని వెంకన్న, ఉపాధ్యక్షుడు మోడెం వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు బబ్బూరు ఉప్పలయ్య, సొసైటీ అధ్యక్షుడు గంధం వెంకన్నలతో పాటు పలువురు సొసైటీ సభ్యులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు

*కేసముద్రం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*




కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. మరో రెండు రోజుల్లో ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు సేకరించిన రకరకాల పూలతో బతుకమ్మలు పేర్చి ప్రదర్శించారు. ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ విశేషాల గురించి ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్, మైసయ్య, ప్రవీణ్, రాజు, మున్ని, జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

*గూడూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త*

గూడూరు మండలంలో సోమవారం పర్యటించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. మృతులకు నివాళులర్పించారు. మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు ముత్యం శ్రావణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొరెం సురేష్ కుటుంబ సభ్యులను, అదేవిధంగా చిట్ల కొమురయ్య, ఎల్లమ్మల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. చంద్రుగూడెంలో ఇటీవల మృతి చెందిన ఎండి ఫాతిమాబీ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మురళీనాయక్ పరామర్శించి బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల, జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు.



## చిన్నారుల పోషణపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టిసారించాలి : జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



**జనగామ టౌన్, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న చిన్నారుల పోషణపట్ల సూపర్‌వైజర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అదేవిధంగా పూర్వ ప్రాథమిక విద్యపై ప్రత్యేక దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. సోమవారం జిల్లాలోని శమీర్‌పేటలోగల రమాదేవి ఫంక్షన్‌హాల్‌లో జిల్లా సంక్షేమశాఖ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ సెప్టెంబరు నెల మొత్తం పోషణ మాసంగా నిర్వహించామని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, రక్తహీనత బారినపడకుండా ఈ పోషణమాసాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. మొదట ఆశాలు ఐసీడీఎస్ సూపర్‌వైర్లు, సీడీపీవోలు అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికి వెళ్లి సర్వేచేసి పౌష్టికాహారం ఆరోగ్యంపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి సామ్‌లో ఉన్న చిన్నారులను మూడునెలల్లోగా మామ్‌లోకి తీసుకరావాలని, మామ్‌లో ఉన్న చిన్నారులను సాధారణ స్థితికి తీసుకరావాలని, ప్రతీ ఒక్క సూపర్‌వైజర్ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారుల పోషణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, టీఎల్ఎం మెటీరియల్‌ను చక్కగా చేపట్టినందుకు సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లను అభినందించారు. అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యపై త్యేక దృష్టిసారించాలని, ఈవిద్య గురించి పంచాయతీ కార్యదర్శుల సహాయంతో ఇంటింటికి



వెళ్లి చిననరుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వివిధ కేంద్రాల్లో న్యూట్రీషన్ గార్డెన్‌ల ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. అలాగే పూర్వ ప్రాథమిక విద్య ప్రణాళిక స్టాల్‌ను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా చిరుధాన్యాలు, వాటితో చేసిన వివిధ వంటకాలను రుచి చూశారు. పండ్లు, కూరగాయలు, ఆకు కూరల స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఆశా కార్యకర్తల దినచర్య రికార్డులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీడబ్ల్యుఓ జయంతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డీఎంహెచ్ఓ రవీందర్‌గౌడ్, జడ్పీ సీఈవో సరిత, డీఆర్‌డీఏ వసంత, డీపీవోస్వరూప, చేనేత జౌళిశాఖ అధికారిణి చౌడేశ్వరి, ఇతర అధికారులు, సీడీపీవో రమాదేవి, ఏసీడీపీవో సత్యవతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పోషణ అభియాన్, నఖీ, ఐసీపీఎస్ బృందాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

### హన్మకొండ జిల్లా రెవిన్యూ అధికారి వై.వి.గణేష్

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** హనుమకొండ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా రెవిన్యూ అధికారి(డీఆర్వో)వై.వి.గణేష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో కూడిన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్, రెవెన్యూ, వైద్య, ఆరోగ్య, విద్య, ఎక్సైజ్, నార్కొటిక్స్, రైల్వే, జీఆర్పీ తదితర శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. గత నెల రోజులుగా మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకున్న చర్యలు తీసుకోబోతున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు వివరించారు. అనంతరం డీఆర్వో మాట్లాడుతూ మత్తు పదార్థాల నియంత్రణకు వాటి మూలాలను తెలుసుకొని పకడ్బంధీ నియంత్రణకు ఏర్పాటు చేసిన కమిటీ సమావేశమై మత్తు పదార్థాలు నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ, ఎస్.కె. సలీమా, డీఎంహెచ్వో డా.లలితాదేవి, డిఇఈవో గోపాల్, పరకాల ఆర్డీవో డా.కే.నారాయణ, నార్కొటిక్స్ డీఎస్పీ సైదులు, కాజీపేట ఏసీపీ తిరుమల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా.రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నిధులను అవసరాలకు వినియోగించుకోవాలి

### జిల్లా డియంహెచ్వో మురళిధర్

**మహబూబాబాద్,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** నేషనల్ హెల్త్ ప్రొగ్రాంకు సంబందించిన నిధులను అవసరాలకు వినియోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.మురళిధర్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టాఫ్ సర్వీస్ బుక్‌లలో ఎంట్రీస్ ఎప్పటికప్పుడు చేయాలని, ఇంక్రిమెంట్‌కు సంబందించిన వివరాలను నమోదు చేయాలని, సిబ్బంది ఒదరు సమయపాలన పాటించాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్వో డాక్టర్ ప్రమీల, ప్రొగ్రాం ఆఫిసర్స్ డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ సారంగపాణి, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్ వలీ మహ్మద్, రవీందర్‌రావు, కెవి రాజు, పురుషోత్తం, శారధ, సబ్‌యూనిట్ ఆఫిసర్ రామకృష్ణ, డిపిహెచ్ఎన్‌వో మంగమ్మ, సీనియర్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ అనివార్యం

### జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**మహబూబాబాద్,సెప్టెంబర్30,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. సోమవారం పదవీ విరమణ పొందిన కానిస్టేబుల్ బాలరాజును జిల్లా కార్యాలయంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ గత 40ఏళ్లుగా క్రమశిక్షణతో పోలీస్‌శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుండి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ అధికారులకు సూచించారు. తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.



## అనిమియా ముక్తు తెలంగాణ గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ములుగు జిల్లా, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :**



జిల్లా కలెక్టర్ ములుగు దివాకర టిఎస్ చేతుల మీదుగా అనిమియా ముక్తు తెలంగాణ గోడ పత్రికను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. 1 నుండి 19 సంవత్సరాల వయసుగల పిల్లల్లో రక్తహీనతను తగ్గించే బాధ్యత వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ డిపార్ట్‌మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ల మీద ఉన్నదని, ఈ డిపార్ట్‌మెంట్లు సంయుక్తంగా పనిచేసి, ఆరోగ్యవంతమైన పిల్లలను తయారు చేయాలని వారు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, అంగన్‌వాడి పిల్లలకు (1-5) రక్తహీనత ఉన్నట్లయితే ఐరన్ పోలిక్ సిరప్, పాఠశాలల పిల్లలలో (6-9) రక్తహీనత ఉన్నట్లయితే పింక్ ఐరన్ ఫోలిక్ మాత్రలు 10-19 వయసుగల పిల్లలకు బ్లూ ఐరన్ మాత్రలు ఇవ్వాలని తెలియజేశారు. దీనితోపాటు పిల్లలు బహిరంగ మలవిసర్జన చేయకూడదని, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుగు కోవాలని, కాఫీ, టీ లాంటి పానియాలు తీసుకోకుండా, పాలు, ఆకుకూరలు, ఆకుపచ్చని కూరగాయలు సి విటమిన్ కలిగిన సిట్రస్ పండ్లు, గుడ్లు వేపలు, మటన్ లాంటి పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని, ఈ మూడు శాఖలు, అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొగ్రాం పిల్లల ఆరోగ్యము మరియు ఇమ్యునైజేషన్ష్లేషన్ అధికారి డా॥ రణధీర్, జిల్లా సంక్షేమ అధికారి శిరీష, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి చంద్రకళ డిప్యూటీ మాస్ మీడియా అధికారి సంపత్, సామాజిక ఆరోగ్య అధికారి పూర్ణ సంపత్ మొదలగు వారు పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం, ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.

హన్మకొండ : హన్మకొండ టౌన్,ఖాజీపేట, దామెర, ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364